HANNA KRUPA®
Christian Devotional Monthly Magazine

సంపుటి : 11 సంచిక : 2

ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| విలియంకేరి... | ఆంద్రూస్ దావల | 4 |
| ప్రవక్తయైన దానియేలు | కొడవటికంటి | 6 |
| వేదఋషులు తెలిసిన దేవుడు | గుండాబత్తిని | 8 |
| బైబిల్ సమాచారము | ఆలూరి నిర్మలా మ్యాత్యూస్ , ఒంగోలు | 10 |
| ఉత్తరాలు | హన్నాకృప డెస్క్ | 10 |
| ఆగష్టు నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ , ఏలూరు | 12 |
| విశ్వాసంలో ... | కొడవటికంటి | 14 |
| క్రీ॥శే॥వై.యస్.చిన్నకొండా రెడ్డి | శ్రీ.వై.యస్.ప్రకాశ్ రెడ్డి , పులివెందుల | 18 |
| సాక్ష్యము | రెవ.డా.యం.యస్.శాంతవర్ధన్ , గుంటూరు | 20 |
| వెట్టివాడు - ఇవాన్ | లియో టాల్‌స్టాయ్ | 22 |
| వాక్యంలోని వనితలు | శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలు | 27 |
| యేసుకథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |


**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**
చీఫ్ ఎడిటర్, హన్నాకృప
పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)
కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001
**9866716506**

**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**
బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అకౌంట్ హోల్డర్: కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

# జీవనమంతయు...



పాతనిబంధనలోని సంఘటనలను యేసుప్రభువు ఈ లోకములో తన సేవాకార్యక్రమములో ఉపయోగించాడు. అన్నిటికంటెముందు – సారెపతు విధవరాలిని గురించి తను పెరిగిన నజరేతుగ్రామములో ప్రస్తావించారు. యేసు ప్రభువు నోటనుండి ఒక స్త్రీని గురించి పలుకరించబడటం గొప్ప భాగ్యం కాదా?

ఏలియా దినములయందు మూడేండ్ల ఆరునెలలు ఆకాశము మూయబడి, దేశమందంతటను గొప్ప కరువు సంభవించినపుడు ఇశ్రాయేలులో అనేకమంది విధవరాండ్రు ఉండినను, ఏలియా – సీదోనులోని సారెపతు అను ఊరిలో ఉన్న ఒక విధవరాలి యొద్దకే గాని, మరి ఎవని యొద్దకును పంపబడలేదు.

ఏలియా ఆమె యొద్దకు యెహోవా దేవునిచే పంపబడ్డాడు. 'నీవు సీదోను పట్టణ సంబంధమైన సారెపతు అను ఊరికిపోయి అచ్చట ఉండుము. నిన్ను పోషించుటకు అచ్చటనున్న యొక విధవరాలికి సెలవిచ్చియున్నాను' అన్నాడు. ఈమె ఎంత ధన్యురాలు? బీద విధవరాలు తినటానికి ఇంట్లో పట్టెడు పిండి మాత్రం ఉంది. కట్టెలు లేవు. ఒక కుమారుడు. పలుకుబడి లేదు. బంధువులు లేరు. ఈ స్థితిలో ఉన్న ఒక క్రైస్తవురాలిని పలుకరించండి – దేవుని మీద ఎన్ని నేరాలు చెబుతుంది? బీద, బీద అనే మాట ఎందరి నోట్లోనుండి బయటకు వస్తుంది? ఎంతమంది బీద సేవకుడనని, నాది బీద సంఘము అని అంటారు?

విత్తనాలు నేలలో పెట్టకుండా చెట్లు ఎలావస్తాయి? చెట్టుకు నీరుపోయకుండా ఎలా ఎదుగుతాయి? ఇలా చేయకుండా కాయలకోసం ఎదురుచూస్తే తప్పు దేవునిదా?

ఆమె యెహోవా దేవుని నామమును ఎరిగినది కనుక ఏలియాతో – రూపం, వేషం చూసి, 'నీ దేవుడైన యెహోవా జీవము తోడు' అన్నది. ఇశ్రాయేలీయులలో కొన్ని లక్షల మంది విధవరాండ్రు భక్తిగలవారు ఉన్నారు. అయితే ఇతరులకు సహాయముచేసే విషయములోను, తన ఆహారమును (నీ ఆహారమును ఆకలిగొనినవారికి పెట్టుటయు యెషయా 58:7) ఇతరులకు పెట్టటం అలవాటుగా చేసుకొన్నది. అందువలన కరువులో ఏలియా ఒక్కడే పోషించబడటం గొప్పకాదు గాని అతనితో పాటుగా మరియొకరు – ఆమెకూడా ఆహారం పొందటం గొప్పకాదా? నిజానికి దేవుడు ఏలియా రక్షణకొరకు ఆమెయొద్దకు పంపలేదు కాని, ఆమెను పోషించటానికి ఏలియాను ఆమె యొద్దకు పంపాడు.

'నీ దగ్గర ఉన్న కొంచెం పిండితో ముందు నాకు ఒక రొట్టె చేసి నా యొద్దకు తీసుకొనిరా! తర్వాత నీకును, నీకుమారునికి అప్పము చేసుకొనుము' అన్నాడు. ముందు దేవునికి. దేవునికి ఇవ్వవలసినవి ముందు – మిగిలితేకాదు.

దేవదానంగారు నా పత్రికను ప్రేమించి ప్రతినెల మొదటితారీఖునే వెయ్యిరూపాయలు నాలుగు సంవత్సరాలుగా పంపిస్తున్నాడు కామాలా అనుకున్నాను. మొన్న మాటలమధ్యలో ఆయనకి 15,819రూ. పెన్షను వస్తుంది అని, అందులో దేవునిపేరిట అనేకులకు 12,088రూ. పంచి, ఇంటిదగ్గర ఉన్న లెప్రసీ పేషెంటుకు ఇచ్చి, మిగిలిన 3,721రూ. ఇంట్లోకి వెళ్తానని చెప్పాడు. ఆయన నివశించే ఇల్లు వందసంవత్సరాల క్రితం కట్టిన పాతఇల్లు.

మీరు ఎందుకు ఇలా చేస్తున్నారు. మూడువేల రూపాయలతో ఓ గొప్ప అపార్టుమెంటులో చేరవచ్చుకదా! అంటే – 'మాతండ్రి జెడ్డా లక్ష్మయ్యగారు చేసినంత నేను చేయటం లేదండి. మాతండ్రి పుట్టంగానే మాతాత చనిపోయాడు. ఆయనను ఎవరో చేరదీసి చాకితే చెప్పులుకుట్టి, వ్యాపారాలు చేసి, అనేకులను ఆదుకొన్నాడు. అందువలన ఆయన బిడ్డలందరు పోస్టుగ్రాడ్యుయేట్లుగా దేవుడు చేసాడు. నా మనుమడు అమెరికాలో ఆరో తరగతి చదువుతున్నాడు. నేను దేవునికిచ్చేదెంత?' అన్నాడు.

కాబట్టి బీద అంటే గొప్పవాళ్ళవటానికి దేవుడు చెప్పిన పద్ధతులు పాటించకుండా తనకంటే ముందు తరమువారు నడచిన దారిలో నడచి లేమిలోనకి వస్తున్నారు.

వెదజల్లి అభివృద్ధి పొందువారు కలరు.

తగిన దానికన్న తక్కువ ఇచ్చి లేమికి వచ్చువారు కలరు. సామె 11:24

**(సశేషం)**

# విలియం కేరి - మహనీయ జీవితం 4

రచన - ఆంద్రూస్ దావల

ప్రకృతిలోని పశుపక్ష్యాదులన్నీ, జంతుజాలాన్ని, దేవతామూర్తులుగా ఎంచుకొని పూజించే భారతదేశాన్నే తానిప్పుడు దర్శించబోతున్నాడు. పంచభూతాల్ని దైవాంశ సంభూతులుగా నిత్యమూ ఆరాధించే ప్రజల దగ్గరకే తానిపుడు ప్రయాణం కట్టాడు. మానవునికి ప్రకృతి ప్రేమ నామమాత్రమే! ఆ ప్రేమ వెఱ్ఱితలలు వేసి, దానిని సృష్టించిన యెహోవా దేవునికి మారుగా ప్రకృతినీ, అందులోని వివిధాంశాల్ని ఆరాధనీయంగా మలచుకొని, వాస్తవాన్ని ప్రక్కదారి పట్టిస్తున్న, గాడితప్పిన ఆస్తికులతోనే సమీప భవిష్యత్తులో తన మనుగడ.

వ్యాధిమూలంగా తన దినచర్యలో మార్పులొచ్చాయి. పడకకంటుకొని పడుకోవడం తన స్వభావానికే విరుద్ధం, ప్రకృతితో తనకున్న అనుబంధానికి ఆటంకం. ఈనాడు తేరుకుని బయటపడి ప్రకృతిలో లీనమైపోతుంటే, ప్రకృతిలోని అంశాన్ని తదేకంగా పరకాయించి చూస్తుంటే, ప్రకృతితల్లి ఒడిలో మరలా కూర్చుని ఆ వెచ్చదనాన్ని ఆస్వాదిస్తుంటే - కేరికి తనబాల్యం, కన్నతల్లిఒడిలో కూర్చున్న భావన తలంపుకొస్తూ ఉంది. కన్నతల్లి అశాశ్వతమని, ప్రకృతే తన శాశ్వత జనని అని, ప్రకృతిలోని ప్రతి రూపమూ తనకు చెందినదేనని, అందులోని సాటిమానవులంతా తనకు ఏకోదరులనే భావన వసుధైకకుటుంబానికి రూపకల్పన చేస్తూ ఉంది.

వసుధైకకుటుంబ సిద్ధాంతాన్ని ఊహించుకోగలిగిన మానవుడు, ఊహించుకుని నమ్మినవాడు, నమ్మి - దర్శించుకోగలిగినవాడు తన చుట్టూతా ఉన్న సంకుచిత సరిహద్దుల్ని చెరిపివేసుకోగలుగుతాడు. శరీరంలోని రక్త మాంసాలకు తొడుగైన మానవ చర్మానికున్న తెలుపు, నలుపు, పసుపు, ఎరుపు రంగుల తారతమ్యాల్ని విస్మరించి, విశ్వమంతా తనదే, విశ్వవిశాలంలోని మానవులంతా తన వారేనన్న విశాల ధృక్పథం అలవర్చుకున్న సర్వజ్ఞుడు విశ్వ మానవుడవుతాడు.

స్వభావసిద్ధంగా కేరికి బాల్యం నుంచి తారతమ్య బేధాలు లేవు. దేశ, విదేశ వివక్షత లేదు. ఇంగ్లాండులో పుట్టి భారతదేశం తన గమ్యంగా ఎంచుకోవడం అస్వభావికమైనా, అది వాస్తవం. అక్కడే బ్రతకాలనీ, అక్కడి ప్రజల కోసమే తన సువార్త ఉద్యమాన్ని నడిపించాలని, అక్కడే పరమపదించాలనే వాంఛ - ఒక విశ్వ మానవుడికే సాధ్యం. అలా అలా ముసురుకున్న ఆలోచనలమైకంలో మైమరచి పోయాడు కేరి. విశాల ప్రకృతే తనతల్లి అనీ, ఆ తల్లిని నిర్విరామంగా ప్రేమించడమే తన భాగ్యమని తలంచుకు పోతుంటే కేరికి తన బాల్యం, ఆనాటి తన కుగ్రామం, అందులో నివశించిన తన పేద కుటుంబం, ఆ కుటుంబానికి ఆలంబనమైన తన తల్లి, స్ఫురణకొచ్చాయి. మళ్ళీ ఆ జ్ఞాపకాల్లోకి జారిపోయాడు.

✦ ✦ ✦

**దబ్** మంటూ ఏదో విస్ఫోటనాన్ని తలపించే శబ్దం విని కంగారుగా పరుగులాంటి నడకతో పెరట్లో కెళ్ళింది తల్లి. పదేళ్ళ ప్రాయపు విలియం కేరి చెట్టు మొదట్లో వెల్లకిలా పడి, లేవడానికి విఫల ప్రయత్నం చేస్తున్నాడు.

"అయ్యో ! అయ్యో !" అని, ఆమె కేరిని లేవనెత్తి కూర్చోబెట్టింది. రక్తం ఓడుతున్న గాయాల్ని చూసి ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి. గదిలోకి నడిపించుకొనిపోయి, మంచం పైన పడుకోబెట్టాక, ఎముకలేమీ విరగలేదని నిర్ధారణ అయ్యాకనే ఆమె ఆదుర్దా ఉపశమించింది. గాయాలు కడిగి మందు రాస్తూ అడిగింది.

"ఎలా పడ్డావు?"

"చెట్టెక్కుతూ..."

"ఏముందని తాయిలం చెట్టుమీద? కాయలు కాసే సీజనుకూడా కాదుగా?"

"అమ్మా! నువ్వు చూశావో లేదో, ఓ రంగు రంగుల పిట్ట మన చెట్టుమీదకు వచ్చి వాలుతూ ఉంది. ఎంత అందంగా ఉందనుకున్నావూ?"

"ఊ! అయితే?"

అది కొన్నాళ్ళయ్యాక, మన చెట్టు మీదే గూడు పెట్టుకొని గుడ్లు పెట్టింది. నేనెన్నోసార్లు చెట్టెక్కి వాటిని

కళ్ళారా చూశాను. చిన్నిచిన్ని గుడ్లు. కాని, పెట్టి చాన్నాళ్ళయినా ఆ గుడ్లు పిల్లల్ని చెయ్యలేదు. ఇవాళయినా పిల్లలయ్యాయేమో చూద్దామని..." కేరి సిగ్గుతో తల దిండులో దాచుకున్నాడు.

"చెట్లాలనుకోవడం తప్పు. అనుకుని చెట్టెక్కడం మరో తప్పు. ఎక్కినా జారిపడి, ఇంటిల్లి పాదిని క్షోభపెట్టడం క్షమించరాని నేరం" పెల్లుబికివస్తున్న కోపానికి వెనుక, కన్న తల్లి మమకారం దాగుంది. అందుకే నిద్రకొచ్చిన కేరి బుగ్గల పైన ముద్దులు ముద్రించి, తల్లి హృదయం క్షమించింది.

పిన్న వయసులోనూ కేరి పట్టుదలకు ప్రతిరూపంగా మసలుకునేవాడు. చెట్టుమీద నుండి పడిపోయి పట్టుమని కొన్ని గంటలయినా కాలేదు. మరునాడు ఉదయమే మరలా చెట్టెక్కాడు. ఈసారి జాగ్రత్తగా, మెళకువగా, అడుగుతీసి అడుగు వేసుకుంటూ ఎక్కగలిగాడు. ఆకలికి ఆవురావురు మంటూ ఎర్రని గులాబిరంగు నోళ్ళుతెరచి గోలపెడ్తున్న పక్షికూనలు ముద్దుముద్దుగా కళ్ళముందున్నాయి. ఒక్క పిల్లనయినా క్రిందకు తెచ్చుకుని గదిలో పెట్టి పెంచుకుందామని ఆరాటం! ఎలా పెంచాలి? ఏ తిండి పెట్టాలి? భయపడి చచ్చిపోతేనో? ఆప్రయత్నం మానుకుని, మరలా నిర్భయంగా చెట్టెక్కగలిగాడు. చూడాలకున్న కూనల్ని చూడగలిగానన్న తృప్తిచాలనుకొని చెట్టు దిగివచ్చాడు. ప్రకృతి – కేరికి ప్రధమ పంతులమ్మ. ప్రకృతి నేర్పిన పాఠాలు, ప్రకృతిలో తిరిగి అలవర్చుకున్న అలవాట్లు, అనుభవాలు, ఏనాడూ మరచిపోలేదు సరికదా, కేరి వయసుతో పాటు విజృంభించి విశ్వరూపం దాల్చాయి.

కేరికి సీతాకోకచిలుకలంటే అమితి కుతూహలం. ఎంతసేపు వాటిని కన్నార్పకుండా చూసినా తనివి తీరదు. ఇక చాలనిపించదు. ఎప్పటికప్పుడు అదే తొలి దర్శనమన్నట్టు వివిధ కోణాల్లోంచి చూస్తూ విస్తుపోయేవాడు. ఆ తీరే బైబిలు పఠనం విషయంలోనూ కేరి తృష్ణ. చదివిందే మరలా చదువుతున్నట్లు కొత్తదనం కనిపించేది. కొత్తభావాలు స్ఫురించేవి. యేసు దేవుడే తనతో ముఖాముఖిగా మాట్లాడుతున్నంతగా ముగ్ధుడవుతూ మురిసిపోయేవాడు. కేరి గదినిండా వరుసగా బారులు తీరిన రంగు రంగుల సీతాకోకచిలుకలు చోటుచేసుకునేవి. భావి జీవితంలో కూడా ఆయన ప్రైవేటు గదినిండా వైవిధ్యమున్న బైబిలు వాక్యాలు దర్శనమిచ్చేవి.

కేరి స్వస్థలమైన పాలస్పరి గ్రామానికి ఒకవైపు కంచెలా దట్టమైన అడవి. మరో మూడువైపులా పచ్చని పొలాలు. ఆగంతకులకు అదొక శాస్త్రీయ వ్యవసాయ క్షేత్రంగా అగుపిస్తుంది. భూములున్నవారు తీరికలేకుండా పనిచేసుకుపోతుంటే అది లేనివారు నిత్యం ఉపాధికోసం పరుగులుతీసే నిరుపేదలు. అటువంటి తీరే కేరి కుటుంబానిది కూడా! ప్రకృతి అందాలతో పాటు, దైవచింతనకు ఇంగ్లాండు దేశంలోనే పేరుగాంచిన గ్రామం పాలస్పరి గనుక ఆ లక్షణాలూ, ఆదర్శాలూ కేరిని విపరీతంగా ప్రభావితం చేశాయి. దైవసేవకు ఆయనను పురిగొల్పాయి.

కుటుంబంలోని అయిదుగురి సంతానక్రమంలో విలియంకేరి జ్యేష్ఠుడు. అతని చెల్లి మేరి రోగిష్టిగా మంచాన పడున్నా ఆమెది పరిపూర్ణ ప్రార్ధనా జీవితం. ఆ ఇంట్లోంచి బయటకు వెళ్ళే ప్రతి ఉత్తరమూ ఆమె చేతి వ్రాతలే! హస్త ముద్రికలైన అక్షరాలు, చేయి తిరిగిన శిల్పి చెక్కిన శిల్పాల్లా అందాన్నే అలంకరించినట్టుగా ఉండేవి. మున్ముందు మిషనరీ పరిచర్యకు అతని చెల్లి మేరి స్ఫూర్తిదాయకం.

ఒక్క మేనమామ తప్ప – వారి కుటుంబంలో, బంధువర్గంలో, విదేశాలు సందర్శించిన వారెవ్వరూ లేరు. మేనమామ కెనడాదేశం చూసివచ్చాక ఆ దేశంలోని వింతలూ, విశేషాలు, ప్రజల జీవనశైలి వివరించి కథలుగా చెబుతుంటే కేరి కుతూహలంగా వినడమేకాదు, అలా తానూ ఒకనాడు విదేశాలు సందర్శించాలని కలలుకూడా కనేవాడు.

ఆ దినాల్లో ఆ కుగ్రామంలో విలియంకేరి సగటు మానవుడిగా బ్రతుకు వెళ్ళబోసుకుంటున్నాడంటే – అది పొరపాటు. భవిష్యత్తులో తాను ఉద్యమించబోయే మిషనరీ పరిచర్యకు ఆయత్తమౌతున్నాడంటే సబబుగా ఉంటుంది. పుస్తకపఠనం ఆయన ఆరాటం. మాతృభాష నధిగమించి ఇతర భాషలు కూడా నేర్చుకోవాలనేది ఆయన నిరంతర తపన. ప్రాధమికంగా, అంతర్గతంగా అతనిలో చెలరేగుతున్న ఈ సద్గుణాలు మున్ముందు ఆయన మిషనరీ సేవకు, బైబిలు అనువాద ఉద్యమానికెంతగానో ఉపకరించాయి.

**(సశేషం)**

# ప్రవక్తయైన దానియేలు

దానియేలు – దేవుడు న్యాయాధిపతి. పాత నిబంధనలోని నలుగురు పెద్ద ప్రవక్తలలో ఆఖరివానిగా క్రైస్తవత్వము చెబుతుంది. కాని, హెబ్రీయులు చిన్నప్రవక్తలలో ఒకనిగా చెబుతారు. అతనిద్వారా ప్రవక్తలు చేసే అద్భుతమైన కార్యములు జరిగినను దేవునిమాటలు ప్రజలకు చెప్పలేదు. అంటే 'ప్రభువు ఈలాగు సెలవిచ్చుచున్నాడు' అని పెద్ద ప్రవక్తలు చెప్పినట్లు పలుకలేదు. యిర్మియా వలె అతని జన్మగురించి కాని, పితరులను గురించి కాని చెప్పబడలేదు. కాని అతను ఒక ఉన్నత స్థితికలిగిన వంశమునుండి వచ్చాడు. క్రీ.పూ. 586లో నెబుకద్నెజరు యూదా రాజ్యము మీద దండెత్తి వచ్చినపుడు చెరగొని పోయినవారిలో దానియేలు ఒకడు. ఆరాజు తన రాజ్యములో రాజవంశము లో ముఖ్యుడైన బాలురను వేరుపరచిన వారిలో దానియేలు ఒకరు.

చెరపట్టబడిన వారిలో ఒకడైనను, అన్యదేశములో నివశిస్తున్నాగాని – యెహోవాను ప్రార్థించటము, ధ్యానించ టము మానలేదు. దేవునియందు విశ్వాసము ఉన్నవారి ద్వారానే దేవునికార్యాలు మానవుల జీవితాలలో ప్రచుర మవుతాయి. యూదారాజైన హిజ్కియాకు 39 సంవత్స రముల వయస్సులో పిల్లలు లేకుండా మరణించుట దేవుని చిత్తమైయుండెను. కాని పిల్లలు లేకుండా మరణించుట అతనికి దుఃఖము కలిగించినందున, అతని కన్నీరు చూసి దేవుడు అతనికి పదిహేనుసంత్సరాల ఆయుష్షు ఇచ్చాడు. అప్పుడు రెండుసంవత్సరాలకు మనష్షే జన్మించాడు. మనష్షేకు పన్నెండుసంవత్సరాల వయస్సులో రాజైనాడు. మనష్షే బహుదుర్మార్గుడై యెషయా ప్రవక్త మరణానికి కారకు డయ్యాడు.

అంతేకాక హిజ్కియా బబులోను రాజుసేవకులకు దేవుని గొప్పతనము చూపించకుండా తన ఆస్థి, పిల్లల్ని, భార్యలను చూపించినందున యెషయాప్రవక్త అతని యొద్దకు వచ్చి – మరియు నీ గర్భమందు పుట్టిన నీ పుత్రసంతుకు బబులోనురాజు నగరియందు నపుంసకులుగా చేయుటకై వారు తీసుకొని పోబడుదురు అన్నాడు. అందువలన బబులోను రాజు ఇశ్రాయేలీయుల రాజవంశములో ముఖ్యులై, లోపములేని సౌందర్యముగలవారిని ప్రత్యేకముగా పెంచాడు.

వారిలో దానియేలు, అతని ముగ్గురు స్నేహితులు ఉన్నారు. అయితే అందరిలో వీరు నలుగురు మాత్రం యూదాదేశములోనే కాక బబులోనులో కూడా యెహోవాయే దేవుడని నిరూపించారు. దానియేలు విశ్వాసాన్నిబట్టి – రాజు విచారణచేయగా జ్ఞానవివేకముల సంబంధమైన ప్రతి విషయములోను రాజ్యమందుండు వారందరికంటె శ్రేష్ఠులని నిరూపణ అయింది.

నెబుకద్నెజరు రాజు ఒక కలగని, దానిని మరచి పోయి, దాని భావము తెలుపలేని జ్ఞానులందరితో పాటు దానియేలును కూడ చంపబోయినప్పుడు దానియేలు రాజు వద్దకు వెళ్ళి తన ముగ్గురు స్నేహితులతో కలసి ప్రార్థించి కలభావం రాజునకు చెప్పి, తను గొప్ప పదవి పొందటమే కాక తన స్నేహితులను బబులోను సంస్థానమున విచారణ కర్తలుగా నియమింపజేశాడు. తను రాజసన్నిధిని ఉన్నాడు.

దానియేలు రాజుతో కలభావము చెప్పేటప్పుడు కాని తర్వాత సంవత్సరాలలో కడు వృద్ధుడైనను, బెల్షస్సరు రాజునకు చెప్పినదేమంటే – మహోన్నతుడైన దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచు ఎవరిని స్థాపించకోరునో వారిని స్థాపించునని తెలియజేశాడు. మరియు నెబుకద్నెజరు నకు మానవుల రాజ్యాల చివరిలో దేవుడు ఒక రాజ్యాన్ని స్థాపించుతాడు. దానికెన్నడు నాశనము ముండదు. ఆ రాజ్యము దాని పొందినవారికి గాక మరెవరికి చెందదు అని యేసుప్రభుని రాకను గూర్చి చెప్పారు.

దేవుని యొక్క సార్వభౌమత్వాన్ని నిరూపించటానికి – ముప్పయిరోజులు రాజునుతప్ప మరి ఏ దేవునియొద్ద నైనను మానవుల యొద్దనైనను ఎవరును ఏ విన్నపమును

చేయకూడదని, ఎవడైనను చేసినయెడల సింహముల గుహలో పడద్రోయబడునని ఒక శాసనము పుట్టినప్పుడు ఆ సంగతి తెలియబడినప్పటికి దానియేలు దేవుని ప్రార్థించి సింహముల గుహలో వేయబడినను మరునాడు విడుదల పొందినందున రాజు – ప్రజలందరు దానియేలు దేవునికి భయపడుచు, ఆయన సముఖమున వణకుచు ఉండవలెను. ఆయనే జీవముగల దేవుడు, ఆయనే యుగయుగములుండు వాడు అని చాటించాడు.

యూదుల పురాతన గ్రంధాలయిన మూడు అపో కాఫ్రాలలోను దానియేలు ప్రాధాన్యము వహించాడు. అంతేకాక ముగ్గురు పరిశుద్ధ బిడ్డలు – సూసన్నచరిత్ర – గంట మరియు ఢాకోను అనేవాటిలో ఈయనపేరు ప్రాముఖ్యము. పర్షియన్ (ఇరాన్)ల అపోకాఫ్రాలో కూడా దానియేలు కధానాయకుడిగానే ఉన్నాడు. దానియేలు నివశిస్తున్న భయంకరమైన వాతావరణంలో నుండి తను ఎలా తప్పించుకొనినది వ్రాయబడింది. అందులోనే యెషయా ప్రవచనము ఎలా నెరవేరింది వ్రాయబడింది.

దానియేలు కాలము గడచిన తర్వాత దానియేలు వ్రాసిన ప్రవచనాలను యెరూషలేము యాజకులు ఉపయోగించుకుని అలెగ్జాండరు చక్రవర్తి యెరూషలేమును నాశనము చేయకుండా కాపాడగలిగారు. దానియేలును సింహాలగుహలో వేసినను, షద్రక్ మేషక్ అబెద్నెగో అనువారు రాజశాసనమును ధిక్కరించినపుడు వారు ఖచ్చితముగా మరణిస్తారని తెలుసు, అయినను వారు దేవుని – తమ ప్రాణములకంటే ఎక్కువగా ప్రేమించారు.

దానియేలు గ్రంధములోనే మనకు గాబ్రియేలు దూత, మిఖాయేలు దూత అను ఇద్దరు ప్రముఖదూతల ప్రస్తావన కలుగుతుంది. (8:16) (10:12)

క్రీ.పూ. 537లో కోరెషురాజు – మీలో ఎవరు ఆకాశమందున్న దేవుడైన యెహోవాకొరకు యూదాదేశ మందున్న యెరూషలేమునకు బయలుదేరి యెరూషలేము లోని దేవుని మందిరమును కట్టవలెనని చాటించాడు. కాని దానియేలు కడు వృద్ధుడైనందున అయిదునెలల ఎడారి ప్రయాణం చెయ్యలేకపోయాడు.

రోమన్ క్యాథలిక్ చర్చివారు జూలై 21వ తారీఖు ను పరి.దానియేలు దినముగ పాటిస్తుంటారు. ఆయన బబులోనులో చనిపోయి రాజులసమాధిలో పాతిపెట్ట బడ్డాడని చెబుతారు.

షూషనుకోటలో ఉన్న యూదుల ప్రార్ధనాస్థలము లలో ఒకదానియందు అంటే ఒక సమాజమందిరములో దానియేలు సమాధి ఉన్నదని, అయితే ఆయన అవశేషాలను మరెక్కడో పదిలపరిచారని 12వ శతాబ్ది యాత్రికుడయిన బెంజమిన్ ట్యూడాల్ వ్రాశాడు.

చాస్రా (ఇప్పుడు దానిని కార్కే)నదికి ఇరుప్రక్కల ఉండే జనులు – దానియేలును మోసిన “పాడె” మా దగ్గర ఉండాలంటే మా దగ్గర ఉండాలని కొంతకాలం ఈ ప్రక్కన ఉంచి, కొంతకాలము ఆ ప్రక్కన ఉంచారు. చివరికి నది మధ్యలో నదిమీద ఊగేటట్లుగా కట్టారు. వారు కూడా దానియేలు సమాధిని గురించి పూర్తి వివరణ ఇవ్వలేదు.

దానియేలు ఇరాన్‌లోని ‘షూష’ పట్టణంలో పాతి పెట్టబడ్డాడని మహమ్మదీయులు చెబుతారు. ఖురాన్‌లో దానియేలు పేరు పలుకరించకపోయినా దానియేలు ముస్లిం లకు ప్రవక్త. చాల శతాబ్దాలకు పూర్వం తెగులు వచ్చి వేలమంది జనం చచ్చిపోతుంటే దానియేలు ప్రార్థన ద్వారా చాలామంది బాగుపడ్డారు అని అంటారు.

“నా దగ్గర నీవంటి ప్రవక్తలు వేయిమంది ఉండి నప్పటికి నీలాంటివారిని స్వదేశమునకు వెళ్ళుటకు అనుమతి వ్వనని దానియేలును యూదాదేశమునకు రాజు అనుమ తించలేదని మహమ్మదీయులు చెబుతారు. పైగా ‘స్వప్నము’ల మీద దానియేలు ఒక గ్రంధము రచించాడని చెబుతారు.

దావీదురాజు తన భార్య అబీగయీలుకు పుట్టిన కుమారునికి దానియేలు అను పేరుపెట్టారు. బబులోను నుండి యూదాదేశమునకు ఎజ్రాను వెంబడించిన ఒకని పేరు దానియేలు, నెహెమ్యాతో పనిచేసిన ఒకనిపేరు దానియేలు.

దేవుని దగ్గరనుండి పంపబడిన ఒక దూత దానియేలూ! – నీవు బహుప్రియుడవు గనుక నేను నీ యొద్దకు పంపబడితిని అని 10:11లో చెప్పినదానిని బట్టి దానియేలు దేవునికి బహు ప్రియుడైయుండెను.

**(సమాప్తం)**

# వేదఋషులు తెలిసిన దేవుడు

– గుండాబత్తిని

దైవ జ్ఞాన ప్రాముఖ్యత :-

1. **యథైధాంసి సమిద్ధో అగ్ని
ర్భస్మ సాత్కురుతే అర్జున,
జ్ఞానాగ్నిస్సర్వ కర్మాణి
భస్మసాత్కురుతే తథా**

ఓ అర్జునా! బాగుగ ప్రజ్వలింపజేయబడిన అగ్ని ఒక కట్టెల మోపును బూడిదగా మార్చినట్లు, దేవుని జ్ఞానమనే అగ్ని సకల పాపములను నిర్మూలము చేయును.

**భగవద్గీత 4:37**

2. **రాజ విద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్,
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్**

సృష్టికర్తను గూర్చిన జ్ఞానము విద్యలలోకెల్ల శ్రేష్టమైనదియు, రహస్యములలోకెల్ల అతి రహస్య మైనదియు, సర్వోత్కృష్టమైనదియు, పవిత్రమైనదియు, ప్రత్యక్షముగా తెలియదగినదియు, ధర్మయుక్తమైనదియు, అనష్ఠించుటకు మిగుల సులభమైనదియు, నాశన రహితమైనదియునై యున్నది.

**భగవద్గీత 9:2**

3. **ఋచో అక్షరే పరమే వ్యోమన్
యస్మి న్దేవా అధివిశ్వే నిషేదుః
యస్తం నవేద కిమృ చా కరిష్యతి
య ఇత్త ద్విదు స్త ఇమే సమాసతే**

నాశనము లేనివాడును, సర్వోన్నతుడునైన దేవుని శక్తియందు వేదాలు, వివిధ దేవతలు నివసిస్తున్నారు. ఆ సర్వశక్తిమంతుని తెలిసికోలేని వాడికి వేదాల వలన ఏమి ప్రయోజనము? ఆ సర్వోన్నతుడైన దేవుని తెలిసికొన్న వారే ధన్యులు. **ఋగ్వేదము 1:164:38**

4. **అనుభూతిం వినా మూఢో వృథా బ్రహ్మణీ మోదతే
ప్రతిబింబిత శాఖాగ్రఫలాస్వాదన మోదవత్**

దేవుని గూర్చిన అనుభవము లేకుండగనే, దేవుని గూర్చి మాటలాడుచు, ఆనందించేవాడు, నీటిలో ప్రతిబింబించుచున్న చెట్టుపండ్లను తినగోరు మూర్ఖునితో సమానుడు.

**మైత్రేయోపనిషత్ 2:22**

5. **అధీత్యా చతురో వేదా న్సర్వ శాస్త్రాణ్యనేకశః
బ్రహ్మతత్త్వం న జానాతి దర్శీపాకరసం యథా**

నాలుగు వేదములు, సమస్త శాస్త్రములను పలుమార్లు చదివినను, సృష్టికర్తను గూర్చిన అనుభవము లేనియెడల, గరిటె – పాకము యొక్క రుచి ఎరుగజాలనట్లు మనుజుడు సృష్టికర్తను గూర్చిన జ్ఞానమును పొందలేడు.

**ముక్తికోపనిషతు 2:65**

6. **నత విదాథ య ఇమా జ జాన
అన్యద్యుష్మాక మంతరం బభూవ ।
నీ హారేణ ప్రావృతా జల్ప్యా చా
అసుతృప ఉక్థశాస స్ఛరన్తి ॥**

సకల భువనములను సృష్టించిన సృష్టికర్తను మీరు ఎరుగరు. మీ బుద్ధికి ఆయనను తెలుసుకొను శక్తిలేదు. ఆయన జీవితము మీజీవితము వంటిది కాదు. అజ్ఞానమను పొగమంచు కప్పిన జనులు మీరు. నానా కల్పనలు చేయుదురు. మీరు ఇహ భోగములకే యత్నింతురు. తాత్వికముగా ఆలోచించరు.

**ఋగ్వేదం 10:82:7**

7. **యో బ్రహ్మాణం విదధాతి తస్మై వేదాంశ్చ సర్వాన్
ప్రహిణోతి చాగ్ర్యమ్, తం వై ప్రభుం పితరం ॥
దేవతానాం మమాపి విష్ణోర్జనకం దేవమీడ్యమ్**

ఎవడు బ్రహ్మను సృష్టించి అతనికి సర్వవేదము లను ప్రసాదించాడో, ఆ ప్రభువును, సర్వదేవతలకు తండ్రిని, నాకును, విష్ణువునకును తండ్రిని, స్తుతింపతగిన దేవుని దేవతలు మోహము వలన ఎరుగలేరు.

**శరభోపనిషత్ 2:1 (2వ శ్లోకం మొదటి పాదం)**

8. **న తత్ర చక్షుర్గచ్ఛతి నవాగ్గచ్ఛతి నోమన్న ।**

**న విద్మో న విజానీమో యథైత దనుశిష్యాత్ ॥**
**అన్యదేవ తద్విదితాదథో అవిదితా దధి ।**
**ఇతి శుశ్రుమ పూర్వేషాం**
**యేవ స్తద్ వ్యాచచక్షిరే ॥**

ఆ పరమదేవుని నేత్రములతో చూచుటకు వీలు కాదు. వాక్కుతో చెప్పుటకు వీలుకాదు. మనసుతో చింతించుటకు వీలుకాదు. అట్టి ఆత్మను బోధించుట ఎట్లు? ఏ ప్రకారము ఈ సృష్టికర్తను ఇతరులకు చెప్పగలమో తెలియుట లేదు. ఆ దేవుడు కంటికి కనబడెడి వాటికిని, కంటికి కనబడని వాటికిని అతీతమైనవాడు. మా గురుదేవులు ఈ రీతిగా చెప్పుచుండుట వినియుంటిని.

**కేనోపనిషత్తు 1:3,4**

**9.** **సదృశం చేష్టతే స్వస్యాః**
**ప్రకృతేరాజ్ఞ నవానపి**
**ప్రకృతిం యాన్తి భూతావి**
**నిగ్రహః కిం కరిష్యతి**

జ్ఞానవంతుడైనను తన పుట్టుకతో వచ్చిన స్వభావమును అనుసరించియే ప్రవర్తిస్తున్నాడు. సకల ప్రాణులు తమ సహజగుణమును బట్టియే ప్రవర్తించుచున్నవి. కావున నిక నిగ్రహమేమి చేయగలదు?

**భగవద్గీత 3:33**

**10.** **మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే**
**యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః**

అనేక వేలమంది మనుజులలో ఏ ఒకానొకడో మోక్ష సిద్ధికై యత్నించుచున్నాడు. అట్లు యత్నించువారైన అనేకమందిలో ఏ ఒకానొకడు మాత్రమే నన్ను వాస్తవముగా తెలుసుకొనగల్గుచున్నాడు. **భగవద్గీత 7:3**

**11.** **తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత**
**తత్ర్వ సాదాత్వరాం శాన్తిం**
**స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్**

ఓ భరత వంశీయులారా! సంపూర్ణముగా దేవుని శరణు వేడుకొనుడి. మీ ప్రాణ శరీరాత్మలను ఆయనకు లోపరచుకొనుడి. ఆయన కృపవలన మీకు దివ్యశాంతి, మోక్ష ప్రాప్తి దొరుకుతుంది. **భగవద్గీత 18:62**

**12.** ఒకసారి నారదుడు సనత్కుమారుని దగ్గరకు వెళ్ళాడు. వారిద్దరి మధ్య సంభాషణ ఈ క్రింద చదవండి:

నారదుడు సనత్కుమారునితో – "నాకు జ్ఞానోపదేశము చేయుము"ని ప్రార్థించాడు. "నీకు తెలిసినదంత ముందుగా చెప్పు. తదుపరి నీకు జ్ఞానోపదేశము చేస్తాన"ని సనత్కుమారుడు నారదునికి బదులిచ్చాడు.

అప్పుడు నారదుడేమన్నాడంటే – "అయ్యా! నాకు ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణ వేదము, ఐదవ వేదమని చెప్పబడు ఇతిహాస పురాణములు, వ్యాకరణము, శ్రాద్ధకల్పము, గణితశాస్త్రము, సిద్ధాంతము, దూమ కేతూత్పాతములను చెప్పెడి శాస్త్రము, తర్కము, ఏకాయనము, నీతిశాస్త్రము, వేద విద్య, శిక్షాకల్పాదులు, భూతవిద్య, ధనుర్వేదము, జ్యోతిష్యం, సర్పవిద్య, నృత్య గీతాది లలిత కళలు, మున్నగు విద్యలన్నియు నాకు తెలియును" అని చెప్పెను.

మరియు "మహాత్మా! నాకు మంత్రాలు తెలియును గాని, ఆత్మను (దేవుని) గూర్చి తెలియదు. **దేవుని ఎరిగిన వాడే శోకము నుండి విడిపడి, ముక్తుడగునని పెద్దల వలన వినియున్నాను.** నేను శోకము నొందియున్నాను. నన్ను శోక సముద్రము నుండి దరిచేర్చ ప్రార్థన" – అని నారదుడు సనత్కుమహర్షిని అర్థించెను.

**ఛాందోగ్యోపనిషత్ 7:1:1-3**

**(సశేషం)**

ప్రసంగములు
పత్రికలో
ప్రచురణ కొరకు
పంపవద్దు

# బైబిల్ సమాచారము

**ఆలూరి నిర్మలా మ్యాథ్యూస్, ఒంగోలు**

**1.** బైబిల్ అనుమాట 'బైబ్లాస్' అనే గ్రీకుపదము నుండి వచ్చెను.

**2.** ప్రారంభంలో పాతనిబంధన హెబ్రీ, అరబిక్ భాషలలోను, క్రొత్తనిబంధన గ్రీకు భాషలోను రచింపబడెను.

**3.** జాన్ విక్లీఫ్ బైబిల్‌ను 1356వ సంవత్సరములో ఇంగ్లీష్‌లోనికి అనువదించెను.

**4.** విలియం కేరి ఆదిమభాష నుంచి తెలుగులోనికి 1805వ సంవత్సరములో క్రొత్తనిబంధన అనువాదం చేసెను. ఈ అనువాదము అగ్ని ప్రమాదములో 1812 మార్చి 11 సాయంత్రము దహింపబడెను.

**5.** మొదటి సంపూర్ణ తెలుగు బైబిల్ 1860 సంవత్స రములో వార్డ్‌లా హే అచ్చువేయించెను.

**6.** క్రీ.శ. 1772 ఆమెస్టర్‌డమ్‌లో ఒక మహనీయుడు బైబిల్‌ను వచనములుగా విభజించెను.

**7.** పాతనిబంధనలోని 39 పుస్తకాలు 31మంది గ్రంధకర్తలు రచించినారు.

**8.** బైబిల్‌ను మొత్తం 1600 సంవత్సరాల కాల వ్యవధిలో రచింపబడినట్లు చరిత్రకారుల అభిప్రాయం.

**9.** బైబిల్‌లో యెహోవా అనుమాట 7000సార్లు వ్రాయబడెను.

**10.** ప్రభువు అనే మాట 1855సార్లు వ్రాయబడెను.

**11.** క్రీస్తు రెండవరాకడ గూర్చి పాతనిబంధనలో 1845 సార్లు, క్రొత్తనిబంధనలో 318సార్లు వ్రాయబడెను.

**12.** యేసే ప్రభువు అని క్రొత్తనిబంధనలో 747సార్లు, అపోస్తలులకార్యముల గ్రంధములో 92 సార్లు వ్రాయబడెను.

**13.** దేవుడు మాట్లాడెను అను మాట 3000సార్లు వ్రాయబడెను.

**14.** పాతనిబంధనలో విమోచనను గూర్చి 4736 వచనాలు, క్రొత్తనిబంధనలో 2934వచనాలు వ్రాయబడెను.

**15.** పరిశుద్ధత అనుమాట పాతనిబంధనలో 830 సార్లు, క్రొత్తనిబంధనలో 250సార్లు వ్రాయబడెను.

**16.** విశ్వాసము అనేమాట యోహాను సువార్తలో 80సార్లు వ్రాసెను.

**17.** యోహాను తన సువార్త, పత్రికలలో ప్రేమను గూర్చి 116 సార్లు వ్రాసెను.

**18.** మారుమనస్సు పొందండి అని క్రొత్త నిబంధనలో 70సార్లు వ్రాయబడెను.

**19.** 'భయపడకుము' అనేమాట బైబిల్‌లో 366 సార్లు వ్రాయబడెను.

**20.** రోజుకు ఒకగంట బైబిల్ చదివేందుకు కేటాయిస్తే ఒక ఏడాదిలో బైబిల్ అంతటిని రెండు పర్యాయాలు పూర్తిగా చదువవచ్చును.

## ఉత్తరాలు

శ్రీ కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర అయ్యగారికి, ప్రభుయేసు పరిశుద్ధ నామములో వందనములతో.....

అయ్యా! తమరు నాకు పంపుచున్న హన్నాకృప మాసపత్రిక యందలి ప్రతి వ్యాసమును చదివి ఆత్మీయంగా ఎంతో తృప్తి పొందుచున్నాను. 'లోకంతీరు' కె.ఇమ్మాను యేలు రాజేంద్ర (చంటి)గారు వ్రాసిన వ్యాసంలోని ప్రతి పేరాగ్రాఫ్‌లోని ఆత్మ నింపుదల, ప్రతి వరుస ఎన్నిసార్లో చదవాలనిపించింది.

అందులోని ఒకవాక్యము :- ఎప్పుడైతే మనం జీవితాన్ని దేవునికి అప్పజెప్తామో అప్పుడు దేవుడు మనయొక్క మొత్తం బాధ్యత - తానే తీసుకుంటాడు. ఎంత చక్కనిమాట!

దావీదు, ఆదాము, మెతూషెల, మోషే, అబ్రాహాము, సొలోమోను, పౌలు, పేదలకోసం పాటుపడ్డ మదర్‌తెరిస్సా వీరందరు దేవునియెడల భయభక్తులు కల్గిన భక్తులు. దేవుడు మానవుని తన స్వహస్తాలతో సృష్టించాడు. తాకటంతో తన ప్రేమను చూపించాడు. తననోటిలో నుండి నరుని నాసికా రంధ్రములలోకి జీవవాయువును ఊదాడు.

మనిషి కోసం ప్రతీదీ సృష్టించాడు. ఆయనకెంత ప్రేమ! ఎంత దయ! స్తోత్రం, హల్లెలూయా!

జనవరి పత్రికలో చంటిగారు వ్రాసిన లోకంతీరు మనిషి భూమ్మీద బ్రతికే కాలం డెబ్బై సంవత్సరాలు, తొంభై సంవత్సరాలు నాలుగు స్టేజిలు దాటుతూ వెళ్ళాలి. ఏలాటి బాదర బందీలేని జీవితం దేవుని వలన మాత్రమే వస్తుంది.

ఎవరైనా డబ్బు ఇస్తే దేవుని సేవచేయడం గొప్ప తనము కాదు. ఎవరికి వారు కష్టపడి పనిచేసి దేవుని పని చేస్తే దేవుడు వారిని ప్రేమిస్తారు. ప్రభువుకిష్టమైన దైవసేవ చేస్తే అడగకుండానే దేవుడు ఎవ్వరికైనా ప్రేరేపించి డబ్బులు ఇవ్వడా?

దేవుని పనిచేసే వారు ఎప్పుడూ ప్రశాంతంగా ఉండాలి. ఎలాంటి టెన్షన్ లేకుండ దేవునిపని చేయాలి. తన యెడల యదార్థ హృదయం గలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది.

మొదట ఆయన రాజ్యమును నీతిని వెదకుడి. అప్పుడు అవన్నియు మీకు అనుగ్రహింపబడును. దేవుడు మనిషిని కాపుదలలోనికి తనంతట తాను వచ్చినపుడు దేవుడు ఆ మనిషికి ఒక కంచె వేస్తాడు. యోబు1:10

పత్రికయందలి ఈ సత్యములను హృదయపూర్వ కముగా ఆత్మ తృప్తితో పరిశుద్ధతలో వ్రాస్తున్నాను. మీరు చేయుచున్న పత్రికాసేవ కోసం నిత్యము ప్రభుని ప్రార్థించు చున్నాను.

**చోరగుడి కనికరమ్మ,**
**కోలవెన్ను, కృష్ణాజిల్లా**

# కొడవటికంటి రచనలు

1. మడిమెను పట్టుకొనినవాడు
2. జప్పత్పనేహు
3. ఆసెనతు
4. అపోస్తలుడు
5. బర్నబా
6. తిమోతి
7. నా చిత్తానుసారుడు
8. గుంట నుండి మింటికి
9. విశ్వాసంలో ఓ మెట్టు
10. తోటలోని పనివాడు
11. గోత్రకర్త
12. నా కుటుంబము
13. నా దూత
14. నా కుమారి
15. సువార్తలలోని యేసుకథ
16. అంత్యదినములలోని యదార్థ ప్రవక్త
17. హన్నాకృప సజీవసాక్ష్యాలు
18. ప్రయాణంలో ఓ మజిలి
19. నా స్నేహితుడు

✦ ✦ ✦

20. విశ్వాసంలో మరో మెట్టు
21. యేసుకథ రెండవ భాగం
22. జీవనమంతయు

**పాఠకులకు విజ్ఞప్తి :-**

**1.** ప్రతినెల పత్రికను 15 తేదీన ప్రింటింగ్ కొరకు పంపిస్తాము కనుక ప్రచురణార్థమై వచ్చే ప్రతి ఉత్తరం 15వ తారీఖు లోపల మాకు అందే విధంగా పంపగలరు.

**2.** పత్రిక మీ చేతికి ప్రతినెల 8వ తారీఖు లోపల రానియెడల అట్టవెనుక ఉన్న ఫోన్ నెంబరుకు ఫోన్ చేయండి.

**3.** పత్రిక పంపమని కోరినవారికి రెండునెలలు మాత్రమే ఉచితముగా పంపగలము. కనుక చందాదారులుగా చేరవలసి ఉంది.

**4.** ఆన్ లైనులో కానుక పంపిన వెంటనే మాకు ఫోన్ చేయకుంటే మాకు చాలా ఇబ్బంది కలుగును.

**5.** అడ్రసు మారిన వెంటనే మాకు తెలుపవలెను. ఏదైన పత్రిక పోస్టులో మాకు తిరిగి వస్తే ఆ అడ్రసు తొలగించబడుతుంది.



!

## మీ జీవితానికో అద్భుతం అవసరమా?

అలాగైతే గుంటూరు, కన్నవారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318, GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

*For your*
**VIDEO & AUDIO NEEDS VISIT JAKIE DIGITALS, VIJAYAWADA-520010**

# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తీకుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తీకులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**



క్విజ్

# ఆగష్టు నెల ప్రశ్నలు 77

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**యెషయా 46 - 55వ అధ్యాయము వరకు**

**1. యెహోవా కొరకు కనిపెట్టువారు ఏమి పొందరు?**

**2. యెహోవా సేవకుల స్వాస్థ్యము ఏమిటి?**

**జూలై నెల ప్రశ్నలకు జవాబులు:**

**1. హిజ్కియా మాటలను బట్టి మనుష్యులు దేనివలన జీవించుచున్నారు?**

**జవాబు :** యెషయా 38:15,16

**2. జూలై మాసంలో వనమహోత్సవాలు విరివిగా జరుగును. కానీ నాటిన చెట్లను పెంచునది?**

**జవాబు:** వర్షము **(యెషయా 44:14)**

**జవాబులు ప్రయత్నించినవారు :**

**శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (నరసరావుపేట)**
**శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)**

## ఈ నెల పోషకులు :

**జూన్ 20 నుండి జూలై 20, 2011 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ యడవల్లి ప్రసాదరావ | హైదరాబాద్ | 2000 |
| శ్రీమతి రేచల్ సిరప్పా | అనంతపురం | 2000 |
| డా॥ ఇ.సి. వినయ్‌కుమార్ | హైదరాబాద్ | 2000 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| శ్రీ జడ్.సి.దేవదానము | కర్నూలు | 1000 |
| శ్రీ విలియం రాజ్ బోడా | రేపల్లె | 1000 |
| శ్రీ భగవాన్ దాస్ | కదిరి | 1000 |
| శ్రీ విజయకిషోర్ | తాడేపల్లి గూడెం | 1000 |
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాద్ | 1000 |
| శ్రీమతి పద్మా పిళ్ళై | హైదరాబాద్ | 1000 |
| శ్రీమతి రత్నకుమారి హానోకు | ఇబ్రహీంపట్నం | 1000 |
| శ్రీమతి కొడవటికంటి విక్టోరియా | హైదరాబాద్ | 1000 |
| శ్రీ లాజరస్ పి.ఎన్. | కాకినాడ | 1000 |
| రెవ. ఐజక్ | కాకినాడ | 500 |
| అపోస్తలుడైన ఎబినేజరు | హైదరాబాద్ | 500 |
| శ్రీ సునిత్‌కుమార్ | హైదరాబాద్ | 500 |
| శ్రీ హ్యారీ బెన్నిసన్ | బెంగుళూరు | 500 |
| బ్రదర్ చంద్రశేఖర్ | మిరియాలగూడ | 500 |
| శ్రీమతి ప్రసన్న భారతి | ఒంగోలు | 500 |
| శ్రీ ఏజర్ల ఎల్లయ్య | ఒంగోలు | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి చంద్రకళా బోయజు | ఒంగోలు | 200 |
| శ్రీమతి సుగుణమ్మ | | 200 |
| శ్రీ అశోక్‌కుమార్ | సికింద్రాబాద్ | 200 |
| శ్రీ కె.నవీన్‌కుమార్ | కందుకూరు | 200 |
| బ్రదర్ చౌదరి, ఎల్.ఐ.సి. | చీరాల | 200 |
| శ్రీ తెంటు శేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీమతి శారా అబ్రాహాం | కాకినాడ | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |

# విశ్వాసంలో మరో మెట్టు 22

జడ్.సి.గారి దగ్గర ఫోను తీసుకున్న సామ్యేలు సాయంకాలం కర్నూలు బస్ రిజర్వేషన్ కొరకు ఆర్.టి.సి.కి వెళ్ళాడు. తిరిగి వచ్చేటప్పటికి ఉదయం తొమ్మిది గంటలు అయింది. సామ్యేలు ఆఫీసులో నలుగురు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. చిన్నకుమారుడు నతనయేలుతో మాట్లాడు తున్నారు.

వీరంతా విజయవాడ, తెనాలి నుండి వచ్చారని పరిచయము అయిన తర్వాత వినయ్ జీ. అనే యవ్వనస్తుడు ఇంతకుముందు విజయవాడ – ఐలాపురం హోటల్‌లో నిత్యజీవజలము (హన్నాకృపకు ముందుండిన పత్రిక) మాసపత్రిక పాఠకుల సదస్సు ఏర్పాటుచేసి, నడిపించిన వాడని సామ్యేలు గుర్తించాడు. అప్పుడు కంపాషన్‌లో పనిచేస్తుండేవారు ఇప్పుడు 'కంపాషన్' వదిలి ప్రభువు సేవలో ఉన్నట్లుగా చెప్పి – 'ఆసెనతు' పుస్తకాన్ని చదివానండి. రాత్రంతా మంచంమీద పండుకొని చదివాను. కొంచెం సేపటికి నా భార్య లేచి, భుజంమీద నా జాకెటంతా తడిచేంత ఎందుకు ఏడ్చారు అన్నది. భయపడుతూ నేను ఆసెనతు పుస్తకం చూపించాను. అప్పటిదాకా నా కండ్లలో నీరు జారుతున్నదని నాకు తెలియదండి. అంత బాగుంది 'ఆసెనతు' అన్నాడు.

తర్వాత, వచ్చిన సంగతి ఏమంటే అని – వీరు బ్రదర్ ఇమ్మానుయేల్ కిషోర్ కుమార్ కనపర్తి, ఫౌండర్ అండ్ డైరెక్టర్ డి.ఇ.జి.యం., ఎడిటర్ ఇన్ చీఫ్ 'ప్రాణదాత'; బ్రదర్ ఆర్.జోసఫ్, ప్రెసిడెంట్ ఇ.జి.ఇ.యం.; బ్రదర్ కె.ఐజక్, ఎడిటర్ ప్రాణదాత; నేను బ్రదర్ వినయ్ జీ., అసోసియేట్ ఎడిటర్ ప్రాణదాత; వీరు బ్రదర్ కె.తిమోతి ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి, సబ్ ఎడిటర్ ప్రాణదాత; బ్రదర్ పి.సతీష్‌కుమార్ అసోసియేట్ డైరెక్టర్ అని పరిచయము చేశారు.

'ఇమ్మానుయేలుగారు – మేము పబ్లిక్ మీటింగ్ గుంటూరులో పెట్టాలని ప్రయత్నిస్తుంటే ప్రభువు ఒంగోలు ఎ.బి.యం. గ్రౌండ్సు చూపించాడు. కనుక మార్చి 23 నుండి మీటింగ్స్‌కు అన్ని ఏర్పాట్లు జరిగినవి. మీరు ఈ కూటములు జయప్రదంగా జరగటానికి సహాయం చెయ్యాలి' అన్నారు.

'చూడండి, ప్రతి సంవత్సరం ఈ గ్రౌండ్సులో చాల మీటింగ్స్ జరుగుతుంటాయి. స్వంత సంస్థ నడిపేవారందరు మీటింగ్‌లు పెట్టి తమ ఉనికిని చాటుకొంటుంటారు. అందు వలన నేనెప్పుడు ఒక్క సభకు కూడా హాజరుకాలేదు. మా ఇల్లు మీటింగ్స్ గ్రౌండ్స్‌కి ప్రక్కనే ఉన్నందున నా బెడ్‌రూం లోకి బాగా వినబడుతుంది.

నాకు నలుగురు కుమారులు ఉన్నారు. నలుగురు ప్రభువు సేవలో ఉన్నారు. వారిని మీకు సహాయం చేయమని అడుగుతాను. కాని నేను గ్రౌండ్సులోనికి రాను' అని చెప్పాడు సామ్యేలు. మీరు ఒక్క సభకయినా హాజరవ్వాలి అని అడిగితే ఆఖరి కూటమునకు వస్తాను, కాని స్టేజిమీదకు పిలువకండి, నాపేరుమీద పిలిచినా నేను స్పందించను అన్నాడు సామ్యేలు. ఆరోజు సామ్యేలు ఇంట్లోనే భోజనాలు ఏర్పాటుచేశాడు.

మరునాడు ఉదయం అయిదు గంటలకు బస్‌దిగి జడ్.సి. గారింటికి వెళ్ళాడు. ఆయన నిద్రలేచి సామ్యేలు కొరకు ఎదురుచూస్తున్నారు.

కాఫీ, టిఫిను అయిన తర్వాత జడ్.సి.గారి కుమారుడు చికాగోలో కాపురమున్నాడని అక్కడ ఆరునెలలు ఉండి తెలుగు క్రైస్తవ సంఘములో ఆరునెలలు క్రైస్తవ సహవాసంలో ఉన్నానని చెప్పాడు. రాజమణిగారనే పాస్టరు గారు, వారి బంధువులలో చంద్రన్ మరియు మిస్ సరోజిని గారు కూడా మీ పుస్తకాలు చదివారని – రాజమణిగారు, వారి మిసెస్ ప్రమీల మీకివ్వమని చందా ఇచ్చారు అని చెప్పారు. 'ఇంతకుముందు కూడ అమెరికాకి నా బుక్స్ ఒక సెట్ వెళ్ళిందండి' అన్నాడు సామ్యేలు. 'ఎవరి దగ్గరకి?' అన్నారు జడ్.సి.

'గుంటూరులో కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజరు చీమకుర్తి రామకృష్ణగారికి హన్నాకృప పత్రిక వెళ్తుంది. ఆయనను ఓసారి చూడవెళ్తే ఆయన నా నవలలు చూసి ఈ బుక్సు అన్నీ ఇల్లినాయిస్‌లో ఉన్న రమేష్, ప్రమీలగార్లకు

పోస్టులో పంపించమన్నాడు. నేను ఒంగోలు వచ్చి పార్సిల్ చేసి పోస్టాఫీస్‌కు వెళ్తే ఎనిమిది వందలు పోస్టేజి అవుతుందని చెప్పారు. తర్వాత నేను గుంటూరుకు వెళ్ళి రామకృష్ణ గారికి ఆ ప్యాకేజి ఇచ్చాను. ఆయన వారి మనిషికి డబ్బులు ఇచ్చి పోస్టుద్వారా పంపించాడు. ఆ తర్వాత రమేష్‌గారు అమెరికా నుండి నాకు ఫోన్ బుక్స్ అన్నీ చదివానన్నారు. రాజమణి – ప్రమీల, రమేష్ – ప్రమీల ఈ రెండు పేర్లున్న వారు ఇద్దరికి అమెరికాలో నా బుక్స్ వెళ్ళాయన్నమాట' అన్నాడు సామ్యేలు. 'మీరు తీరుబడిగా ఉన్నప్పుడు ఒకసారి కర్నూలు వచ్చి రెండు రోజులు మా దగ్గర ఉండాలి' అని అడిగాడు జడ్.సి.

పదిరోజుల తర్వాత తెనాలి వారి సభలకయిన హడావిడి ప్రారంభమయినది. మొదట స్థానిక పాస్టర్లతో గెట్ టు గెదర్ కూడిక పెట్టారు. సామ్యేలు ఇంటి ఎదురుగానే సామ్యేలు చర్చి ఉన్నది. ఆ చర్చిలో దక్షిణప్రక్క తొంభై అడుగుల పొడవు, ఇరవై అడుగుల వెడల్పు ఉన్న పంచలో ఆఫీసు ఉన్నది. లోపల చర్చిలో స్థానిక పాస్టర్ల గెట్ టు గెదర్ ఏర్పాటుచేశారు. వై.యస్.రాజశేఖరరెడ్డి గారి అల్లుడు అనిల్, పులివెందుల; సి.యస్.ఐ. చర్చి పాస్టరు గారయిన యు. సాలమన్‌గారు వచ్చారు. అప్పట్లో పులివెందులలోని వై.యస్.రాజశేఖరరెడ్డిగారి కుటుంబముతో, (దాదాపు 50 మంది) బంధువులతో సామ్యేలుకు ఏమాత్రం పరిచయము లేదు. ఉదయం 11 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగింది. సామ్యేలు తన ఆఫీసులో కూర్చుని అంతా వింటున్నాడే గాని లోనికి వెళ్ళలేదు. భోజనాలు అయిపోయిన తర్వాత 'అనిల్‌గారు' 'ఇంతకి కన్వీనర్ సామ్యేలుగారు కనిపించలేదే' అన్నాడు. కాని ఎవరూ బదులివ్వలేదు.

మొదటిరోజు మీటింగ్ జరిగేటప్పుడు సామ్యేలు సభ చివరిలో సైకిళ్ళు పెట్టే చోట క్రింద కూర్చుని యు.సాలమన్ గారి వాక్యము విన్నాడు. బాగుంది అనుకున్నాడు. అనిల్‌గారు 'యుద్ధము యెహోవాదే' అనే పాట పాడేటప్పుడు చాలా ఆత్మీయముగా కదిలించబడ్డాడు. అలా మూడురోజుల మీటింగ్‌లలో సామ్యేలు చివరిలో ఉన్న సైకిల్‌స్టాండ్ దగ్గర నిలబడి వాక్యము వింటున్నాడు. ఈ రెండు రోజులలో మధ్యప్రదేశ్ – భోపాల్‌లో నివశిస్తున్న సామ్యేలు మరదలు, ఆమె భర్త, పిల్లలు వచ్చారు. అంత దూరం నుండి రావడానికి కారణం ఏమిటి అని అడిగాడు సామ్యేలు. కారణం ఏమిలేదు, ఊరకనే చూడటానికి వచ్చాము. ముఖ్యమంత్రిగారి అల్లుడి ప్రసంగము విందామని వచ్చాము అన్నాడు.

తర్వాత బెంగుళూరులో సేవచేస్తున్న సామ్యేలు తమ్ముడు విజయచంద్ర, మరదలు మంజుల వచ్చారు. సరే వాళ్ళు అప్పుడప్పుడు వస్తుంటారు కదా అనుకున్నాడు. హైదరాబాదు నుండి సామ్యేలు నాల్గవకుమార్తె రణిత, పిల్లలు వచ్చారు. ఏం వచ్చారు? అంటే మీటింగులకు అన్నారు. హైదరాబాద్‌లో నివసించే సామ్యేలు మూడవకుమార్తె, రెండవకుమార్తె పిల్లలతో వచ్చారు. ఇల్లంతా పండుగ వాతావరణంతో ఉన్నది. మీటింగులకు జనం బాగా వచ్చారు. కాంపౌండు నిండిపోతుంది. విజయవాడు నుండి వినయ్ జీ. గారి తండ్రి రెవ.డా.ప్రభాకర్‌రావు, కెనెడియ్ బాప్టిస్టు మిషన్ చర్చి పాస్టరుగా యాభై ఒక్క సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. పెంటె టాక్ మీద – తెలుగు నుండి హీబ్రూ భాష నేర్పడానికి విజయవాడలో క్లాసులు నడిపాడు. ఆయన కూడా కుటుంబ సమేతముగా వచ్చారు.

సాయంకాలం సామ్యేలు భార్య సావిత్రి ఆఖరి మీటింగ్‌కు వస్తానన్నారంటగా! ఈ గుడ్డలు తొడుక్కోండి అని సిల్కుపంచె, లాల్చి ఇచ్చింది. ఇవి ఎక్కడివి? అన్నాడు సామ్యేలు. ఎవరో పంపించారు. నాకు తెలియదు అన్నది. సామ్యేలుకు పంచ కట్టుకునే అలవాటు ఉన్నది. అయినా అవి కట్టుకోవాలనిపించలేదు. కాని ఇంట్లో వాళ్ళ బలవంతం మీద కట్టుకొని మీటింగ్‌కి వెళ్ళాడు. అప్పటికే మీటింగ్ జరుగు తున్నది.

మీటింగ్స్ నడిపిస్తున్న ఇమ్మానుయేలుగారు – వినయ్ జీ. కో ఆర్డినేటరు సామ్యేలు దగ్గరకు వచ్చి మీ కోసమే చూస్తున్నాము. సిస్టర్ (సామ్యేలు భార్య) ఎక్కడ? అన్నారు. వారు కూడ మీతో స్టేజిమీదకు రావాలి అన్నాడు. ఆమె ఎందుకండీ? అన్నాడు సామ్యేలు. సామ్యేలు పెద్దకొడుకు డానియేలు కల్పించుకొని నాయన! ఈరోజు ఆఖరిమీటింగ్, మీరు దేనికి అబ్జక్షన్ చేయవద్దు అన్నాడు.

సామ్యేలు మౌనంగా స్టేజి ఎక్కాడు. ముందుగానే సిద్ధపడి వచ్చిన సావిత్రి కూడా స్టేజిమీదకు వచ్చింది. ఆలస్యం లేకుండా – ప్రఖ్యాత క్రైస్తవ నవలా రచయిత ఈ సభల కన్వీనరుగారైన శ్రీ కొడవటికంటి వారికి సన్మానము చేస్తారు అని మైకులో వినబడింది. సామ్యేలు ఒక్కసారిగా నీరుగారి పోయాడు. ఇదంతా ప్రప్రధమముగా మీతో మీ ఆఫీసులో మాట్లాడినప్పుడే మీకు సన్మానము చెయ్యాలని వచ్చాము. అప్పుడు మీరు సుముఖముగా లేనందున మీ వద్ద దాచి పెట్టాము. కాదనకండి అన్నారు.

స్టేజిమీద నుండి చూస్తే వేలాదిమంది జనం కనబడుతున్నారు. సామ్యేలు మౌనంగా భార్య ప్రక్కలో కూర్చున్నాడు. బెంగుళూరు నుండి వచ్చిన విజయచంద్ర గారు మైకులో సన్మానపత్రము చదువుతున్నాడు. ఫోటోలు తీస్తున్నారు. స్టేజి అంతా సామ్యేలు చుట్టాలతో, స్నేహితులతో నిండి ఉన్నది. ఈ సన్మానము సంగతి సామ్యేలుకు ఊహలో కూడ తెలియకుండా అందరు జాగ్రత్తపడ్డారు.

ఇప్పటికి చాలాసార్లు సామ్యేలుకు చాలాచోట్ల సన్మానాలు జరిగినవి. కాని ఒంగోలులో తను పుట్టి పెరిగిన ఊరిలో, చదివిన స్కూలు ఆవరణలో జరగటం అది గొప్ప భాగ్యముగా ఎంచుకొనలేదు. తన గతచరిత్ర ఇక్కడ అందరికి తెలుసు. పుస్తకాలు వ్రాస్తే వ్రాసి ఉండవచ్చును. అది చదివిన వారిచే సన్మానము చేయించే రీతిగా అవి పనిచేసినా సామ్యేలుకు చాల బాధ కలిగించింది.

ఇంటికి వచ్చిన తర్వాత తను ఇంతగా మోసగించ బడ్డాడే అని సామ్యేలు హృదయంలో మెదులుతూనే ఉన్నది. 'దేవుడు మీయెడల జరిగిస్తున్నకార్యాలు మీరు కాదనకూడదు' అని తను ఎన్నడు ఎరుగని ఓ వ్యక్తి షేక్‌హ్యాండ్ ఇస్తూ అనినమాట సామ్యేలుకు ఊరట కలిగించింది. ఈ మీటింగులు ఎవరో జరిపించారు. వినయ్ జీ. తప్పితే సామ్యేలుకు తెలిసిన వారెవరూ లేరు. కన్వీనరుగా పోస్టర్స్ మీద సామ్యేలు పేరు వేయించారు. సామ్యేలుకు సంబంధము లేకపోయినా, సామ్యేలు కుమారులు అంతా నడిపించారు. లక్షలు ఖర్చుపెట్టి ఈ మీటింగులు జరిపించారు. ఇదంతా దేవుని ప్రేరణేనా? ప్రశ్న ప్రశ్నగానే మిగిలివుంది.

ఆ మరునాడు సాయంకాలం 7 గంటలకు పేంథర్ మోటర్ సైకిల్ మీద 25 కె.జి.ల బియ్యం బస్తాతో ఇంటికి వస్తున్న సామ్యేలుకు ఫోన్ వచ్చింది. బండి ఆపి, ఫోను తీశాడు. ముత్తంశెట్టి బలరాం – సినిమాహాలు ఓనరు 'ఎక్కడు న్నావురా?' అన్నాడు. 'నువ్వు ఎక్కడున్నావు?' అన్నాడు సామ్యేలు. సినిమాహాలులో అన్నాడు. సరిగ్గా నేను బండిమీద ఇక్కడే ఉన్నాను అన్నాడు సామ్యేలు. సినిమాహాలులోకి బండి లోపలికి పోనిచ్చాడు. శంకరరావు, బస్ ఓనరు – రాము ఇద్దరు బయట కూర్చునివున్నారు. కుర్చీ ఒకటి తెప్పించి వేశారు. 'చాలా కాలమయింది, ముగ్గురం కలిసి' అన్నాడు రాము. 'నిన్నజరిగిన సన్మానం విషయం...' అన్నారు. 'అదా! నాకు సంబంధం లేదు' ఇంకా ఎంతమంది ఎలా రియాక్టు అవుతున్నారో? అనుకొంటూ. 'నీకు తెలియ కుండానే నీకు సన్మానం చేసారా?' అన్నాడు శంకరరావు.

'నిజంగా నేను స్టేజిమీదకు వచ్చేంతవరకు నాకు తెలియదు. తెలిస్తే సమ్మతించనని అంతా రహస్యంగా ఉంచారు' అన్నాడు సామ్యేలు.

'సన్మానం చేసింది నువ్వు వ్రాసిన పుస్తకాలను బట్టి కదా?' అన్నాడు రాము. 'నిజమే! కాని అది ఒక ఆధ్యాత్మిక ఆరాధన కార్యక్రమములో జరిగింది. అంటే నా వెనుక ఉన్న చరిత్ర నన్ను ఇబ్బంది పెడుతుంది. అందుకని సన్మానాలకు ఒప్పుకోను' అన్నాడు సామ్యేలు.

'అది పాతకథ. అది జనం మరచిపోయారు. నువ్వు దాన్ని పట్టుకుని వ్రేలాడనవసరము లేదు' అన్నాడు రాము. ఇప్పుడు సామ్యేలు కూర్చున్న ప్రదేశము (సినిమాహాలు క్యాంపస్) 1970 –74 వరకు రోజుకు పది గంటలు సామ్యేలు ఇక్కడే గడిపేవాడు. అప్పుడున్న స్నేహితులలో సగంమంది లోకాన్ని వదిలిపెట్టి వెళ్ళారు. ఎక్కువభాగము పానీయము వలననే! సామ్యేలు కూడ అలా వాళ్ళతో కలసి లోకాన్ని వదలి ఉండ వలసినది. కాని దేవుని ఉచిత కృపవలన దేవునిలో జీవించగలుగుతున్నాడు.

✢ ✢ ✢

సామ్యేలు తండ్రి ఇచ్చిన ఆస్థిలో చర్చి ఒకటి. దానిని ఆరుగురుఅన్నదమ్ములు కలసి నడపాలని నిర్ణయించు కొన్నారు. అందువలన ప్రస్తుతం సంఘకాపరిగా ఉన్న జోషి అప్పుడప్పుడు ఆదివార ఆరాధనలో వాక్యము చెప్పమని

సామ్యేలును పిలిచేవాడు. ఆరాధనలో వాక్యము చెప్పాలంటే సామ్యేలు పూర్తిగా తెల్లదుస్తులు ధరిస్తాడు.

ఆరోజు ఆదివారం సామ్యేలు తెల్ల ప్యాంటు, షర్టు వేసుకొంటుంటే 'ఈరోజు మీరు వాక్యం చెబుతున్నారా?' అన్నది సావిత్రి. ఔను అని ఆఫీసులో కూర్చున్నాడు. కాని తనను ఎవరూ వాక్యము చెప్పమని చెప్పలేదు. సామ్యేలు హృదయంలో వాక్యానికి సిద్ధపడుతూనే, తను ఎందుకు వాక్యం సిద్ధపడుతున్నాడు? అని ఆలోచించుకోసాగాడు. ఇంతలో పది సంవత్సరాల హాస్టల్ అమ్మాయిలు కిటికీ దగ్గరకు వచ్చి జోషి మావయ్య (సామ్యేలు పెద్దతమ్ముడు చర్చి పాస్టరు) మిమ్మల్ని ఈరోజు వాక్యము చెప్పమన్నారు అనినట్లుగా సామ్యేలుకు అనిపించింది. నిజం! ఎవరూ కిటికీ వద్దకు రాలేదు. సామ్యేలు వాక్యం చదువుకుంటున్నాడు. కిటికీ వద్ద ఇందాక ఊహలో చూచిన ఆడపిల్లలు నిలుచుని ఉన్నారు. 'ఏమిటి?' అన్నాడు. 'జోషిమామయ్య మిమ్మల్ని ఇప్పుడు వాక్యం చెప్పమన్నారు' అని వెళ్ళిపోయారు.

ఇది దేవుని ఏర్పాటు అని తెలుసుకొనిన సామ్యేలు చర్చిలోనికి నడిచాడు. (జోషి పెద్దకుమారుడు) సామ్రాట్ పుల్‌పిట్ మీదకు ఆహ్వానించాడు. సామ్యేలు వాక్యము ముగించిన తర్వాత జోషి వచ్చి 'అన్నా! మనతో కలిసి పనిచేస్తున్న సంఘాలన్నిటిలో ప్రతి ఆదివారం ఒక్కోచోట వాక్యము చెప్పు' అని అడిగాను. తర్వాత ఆదివారం ఓ అద్దెకారును పిలిపించి చీరాలలోని సంఘానికి వెళ్ళమన్నాడు. సామ్యేలు ఒక్కడే అంబాసిడర్ కారులో పోతుంటే రోడ్డుప్రక్కన పసిబిడ్డల తల్లులు ఎండలో బస్‌కోసం ఎదురుచూడటం, అనేకులు ఎర్రని ఎండలో చిన్నపిల్లలతో నడచివెళ్ళే వారిని కారులో నుండి చూచాడు. ఒక్క మనిషిమాత్రం వెనక సీటులో కూర్చుని ప్రయాణం చెయ్యటం చాలా అన్యాయము, దేవుడు మెచ్చే పనికాదనిపించింది సామ్యేలుకు.

ఆ తరువాత ఆదివారం ఉదయం అద్దెకారు సిద్ధముగా ఉన్నది. సామ్యేలు 'అద్దెకారు వద్దు, బస్‌లో వెళ్తాను' అన్నాడు. అరగంట వాగ్వివాదము తరువాత సామ్యేలు రిక్షాలో బస్‌స్టాండుకు మనసు నెమ్మదిగా వెళ్ళాడు. ప్రతి ఆదివారం ఐ.ఇ.ఆర్.యఫ్.కు సంబంధించిన సంఘమునకు బస్‌లో వెళ్ళి, వాక్యము చెప్పి వచ్చేవాడు.

✦ ✦ ✦

ఓరోజు పోస్టుమాన్ వచ్చి మూడువేల రూపాయలు మనియార్డరు ఇచ్చాడు. క్రింద స్పేస్ ఫర్ కమ్యూనికేషన్‌లో ఫోన్ నెంబరు, హైదరాబాదు యస్.బి.హెచ్. ఆఫీసర్సు కాలనీ, సైదాబాద్ అడ్రసు మాత్రం వ్రాసి ఉంది.

సామ్యేలు అక్కడున్న నెంబరుకు ఫోనుచేసాడు. సరోజిని అనే రిటైర్డ్ నర్సు ఫోను తీసింది. ఆమె వయసు అరవై పైనే. 'అమెరికాలో ఇల్లనాయిస్ నుండి నేను, సిస్టర్ తారాచంద్రన్ హైదరాబాద్‌కు వచ్చాము. హైదరాబాద్‌లో మా ఇంటిలో ఉన్నాము. అమెరికాలో జడ్.సి.దేవదానము గారి ద్వారా మీ రచనలు చదివే భాగ్యము కలిగినది. వీలైతే క్రింది అడ్రసుకు మీరు, మీ రచనలు తీసుకొని రండి. వాటి ఖరీదు ఇక్కడ ఇస్తాను' అన్నారు. రెండు రోజులు ఆగి సామ్యేలు హైదరాబాదు వచ్చాడు.

ఆ లొకాలిటి చాలా ఖరీదయినది. బ్రహ్మాండమైన బిల్డింగులు, పూలతోటలు. ఉదయం పది గంటలకి మెయిన్ రోడ్డుమీద బస్ దిగి అమెరికా సరోజినమ్మకు ఫోనుచేసాడు సామ్యేలు. 'అక్కడ ఆర్చీ ఉంటుంది. అక్కడే ఉండండి. మా పనివారు వస్తారు' అని చెప్పారు. అరగంట అనేకరకము లయిన కష్టాలుపడిన తర్వాత ఓ వ్యక్తి వచ్చి సందులు గొందులు త్రిప్పి బ్రహ్మాండమైన బిల్డింగ్‌లోకి తీసుకొని వెళ్ళాడు. ఆ ఇంటిలో ఆ ఇద్దరు పెద్దవయస్సునవారు ఉన్నారు. కొద్దిరోజులు ఇక్కడ ఉండి మరలా అమెరికా వెళ్ళిపోతారు. దానం సరోజిని గారు పెద్దామె. ఆమె పెండ్లి చేసుకోకుండా నర్సు పని చేసి రిటైర్డ్ అయ్యారు. తార గారి భర్త చంద్రన్‌గారు పరమపదించారు. పిల్లలు నలుగు రయిదుగురు అమెరికాలోనే ఉన్నారు. వారికి స్వదేశములో సంబంధాల కొరకు చూస్తున్నారు.

ఓ రెండు గంటలు వారితో అనేక విషయాలు మాట్లాడి, ఒంగోలు వచ్చాడు సామ్యేలు. పదిరోజుల తర్వాత వారు సామ్యేలుకు ఫోన్ చేశారు. 'సామ్యేలుగారు! మీరు అమెరికా వచ్చినపుడు మా ఇంట్లో దిగాలి' అన్నారు. ఏదో ప్రక్క ఊరికి పిలిచినట్లు... సామ్యేలుకు జడ్.సి. గుర్తుకు వచ్చాడు.

**(సశేషం)**

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి గారు

**మా నాన్నగారితో తీపి జ్ఞాపకాలు** (డాక్టర్ సుగుణమ్మ, మూడవకుమార్తె, పులివెందుల గారి మాటలలో) :-

ప్రభువు కృపను బట్టి మెడిసిన్‌లో సీటు నాకు తక్కువ డొనేషన్‌కే వచ్చింది. నాన్న, కుటుంబ సభ్యులంతా ప్రోత్సహించి, ఎన్ని ఇబ్బందులు వచ్చినా నన్ను చదివించ డానికి చాలా ప్రయాసపడ్డారు. కాంట్రాక్ట్ పనుల్లో నాన్న ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చింది. ప్రతి విషయంలో దేవున్ని ఆశ్రయించడం వలన ప్రభువులో ఆనందించగలిగారు.

నాన్నగారు క్రమంగా చర్చికి సరైన సమయానికే వెళ్తుండేవారు. చర్చిలో ప్రసంగం తరువాత కీర్తనల గ్రంథం చదివి వివరించేవారు. అందరికీ బైబిలు క్రమంగా చదవమని ప్రోత్సహించేవారు.

నాన్నగారు రైల్వే కాంట్రాక్ట్ పనులు చేస్తున్నప్పుడు ఎక్కువగా నష్టం వచ్చింది. అప్పగించిన పనిని పూర్తి చేయాలంటే మాకున్న ఆస్తులను సైతం అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫ్యాక్టరీ కూడా అమ్మాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయంలో కీర్తనలు 37:25 రాజైన దావీదు – “నేను చిన్నవాడనైయుంటిని, ఇప్పుడు ముసలివాడనైయున్నాను. అయినను నీతిమంతులు విడువబడుట గాని వారి సంతానం భిక్షమెత్తుట గాని నేను చూచియుండలేదు” అన్నట్లుగా, మా నాన్నగారు ఎవరినీ చేయి చాపకుండా ఎవరిమీద భారం లేకుండా చేయగలిగారు.

ఓసారి కాంట్రాక్టు పనులకోసం మహారాష్ట్రకు వెళ్ళినప్పుడు ఎన్నో సంవత్సరాలు అక్కడ ఉండవలసి వచ్చినా, కీర్తన 34:19 ప్రకారం “నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు. వాటి అన్నిటిలో నుండి యెహోవా అతనిని విడిపించును” అనే వాగ్దానం నాన్న జీవితంలో ప్రభువు నెరవేర్చారు. ప్రతి సంవత్సరం డిశెంబర్ 30,31 తేదీలలో మాలో ప్రతి ఒక్క కుటుంబాన్ని దర్శించి సంవత్సరమంతా దేవుడు చేసిన మేళ్ళను బట్టి అందరికోసం ప్రార్థించేవారు. అమ్మకు చదువు లేకపోయినా ప్రభువులో ఎక్కువగా నాన్న బలపరిచారు. ఎంతో ఓర్పు కలిగిన మహిళ మా అమ్మ అని నేను చెప్పక తప్పదు.

నాన్న ప్రతిరోజు ముమ్మారు ప్రార్థించేవారు. ఆ అలవాటు జీవితాంతం కొనసాగించారు. నాకు వివాహం అయిన తరువాత నా భర్త – ఎమ్.డి. చదవడానికి ట్రైనింగ్‌లో ఉన్నప్పుడు నేను నాలుగు సంవత్సరాలు మా అమ్మ, నాన్నతో ఉన్నప్పుడు ఎక్కువగా బైబిలు చదవమని, యేసయ్య సన్నిధిలో ప్రార్థించమని నిత్యం చెప్పేవారు.

ముఖ్యంగా నా విషయంలో హాస్పిటల్ ప్రారంభించే నాటికి మా దగ్గర అసలు ఏమీ డబ్బులేదు. ఇరవై నాలుగువేల రూపాయలు అప్పులో ఉన్నాము. పాత బిల్డింగ్ అద్దెకు తీసుకొని హాస్పిటల్ ప్రారంభించాము. అలాంటి సందర్భంలో హాస్పిటల్ కోసం మా మామగారు కొంత ఆర్థిక సహాయం అందించారు. నాన్నగారు ఎంతో కష్టపడి రూమ్స్ కట్టించి, ఆ పనిలో కుటుంబ సభ్యులంతా సహకరించారు. మావారంతా అలా ఏకమనస్సుతో సహకరించడానికి గల కారణం మా నాన్నగారి పెంపకమే! కుటుంబంలో అందరి వివాహాలు అయిన కొంతకాలానికి వేర్వేరు కాపురాలు పెట్టారు. ఆ సమయంలో అమ్మ, నాన్న – చిన్న తమ్ముడు జోసఫ్ రెడ్డిగారి వద్ద ఉన్నారు.

నాన్నగారు 81వ సంవత్సరం పుట్టినరోజున హాస్పిటల్‌లో ఉన్నా, మా ఇంటికి వచ్చారు. అప్పటికే నాన్నగారు చాలా బలహీనంగా ఉన్నారు. నా భర్త పరీక్షచేసి ఇంజక్షన్ వేశారు. బాగుందని తన ఇంటికి వెళ్ళిపోయారు.

మరుసటిరోజు ఉదయం ఏడుగంటలకు నాన్న మా దగ్గరకు వచ్చారు. చాలా ఆయాసపడుతుండగా నా భర్త పరీక్షచేసి కొన్ని టెస్టులు చేయించారు. రిపోర్ట్‌లో క్యాన్సర్ అని తేలింది. ఆ రాత్రే హైదరాబాద్ మెడ్విన్ ఆసుపత్రిలో చేర్చాము. మూడువారాలు హాస్పిటల్‌లో ఆ తరువాత పులివెందుల్లో మా ఇంటి దగ్గరే ఉన్నారు.

నాన్నగారు హాస్పిటల్లో ఉన్నప్పుడు ప్రతిరోజు ఎంతోమంది దైవసేవకులు, బంధువులు, ఆత్మీయులు వచ్చి నాన్నగారి ఆరోగ్యం కోసం ప్రార్థించేవారు. నాన్నగారు మాతో ఉన్న మూడునెలలు ప్రార్థనతో, బైబిలుపఠనంతో కాలం త్వరగా గడిచిపోతున్నట్లనిపించేది.

నాన్నగారు హాస్పిటల్‌లో అనారోగ్యంతో చేరినప్పుడు అప్పటికి ఆయనకు ఏవిధమైన అప్పులు లేవు. ఆయనకు ఒక స్థలం ఉండేది. దానిని అమ్మి, వచ్చినడబ్బులో పదిశాతం తనకోసం ఉంచుకుని మిగిలిన తొంభైశాతం దేవుని సేవకోసం, సువార్త ప్రకటించడానికి వ్యానుకోసం బ్రదర్ పాల్‌రెడ్డి అన్నగారికి ఇచ్చారు. దేవునికి ఇచ్చే విషయం లో ఆయనకు ఆయనే సాటి. 1993వ సంవత్సరం నవంబర్ 12వ తేది శుక్రవారం మధ్యరాత్రి సమయంలో నిద్రలేచి "అన్ని కాలంబుల నున్న యెహోవా" అనే పాటంతా పాడు కున్నారు. శనివారం మధ్యాహ్నం నుండి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయారు.

దేవుడు నాన్నకు చివరిఘడియ అని తెలియపర్చా రేమో! కుటుంబంలో అందరినీ పిలిపించి ఒక్కొక్కరి మీద చేతులుంచి 'దేవుడు నిన్ను దీవించునుగాక' అని దీవిస్తూ, రాత్రి పదిగంటల వరకూ మాట్లాడుతూనే ఉన్నారు. ఆదివారం పూర్తిగా కోమాలో ఉన్నారు. ఆ సమయంలో చాలామంది బంధువులు 'కుమార్తె ఇంటిలో తండ్రి చనిపోయాడు అంటారు. నాన్నను బయటపెట్టండి, లేదా సొంత ఇంటికి తీసుకెళ్ళండి' అని అన్నారు. నేను వెళ్ళి మా మామగారితో ఈ విషయాన్ని తెలియజేశాను. మా మామయ్యగారికి మా నాన్నగారంటే ఎనలేని అభిమానం.

వెంటనే మా మావయ్యగారు – "ఆయనే మన కుటుంబానికి గాడ్‌ఫాదర్ లాంటివారు. ఆయన చివరి శ్వాస ఆగేంతవరకు మన ఇంటిలోనే ఉంటారు" అని నన్ను మామయ్యగారు ధైర్యపరిచారు. చివరికి అదే రాత్రి 9:30 గంటల సమయంలో ప్రభువు పిలుపునందుకొని మా తండ్రి గారు ప్రభువునందు నిద్రించారు!

నా చదువు విషయంలోను, మా ప్రాక్టీస్ విషయంలోను నాన్నగారు, మా కుటుంబీకులు ఎంతగానో తోడ్పడినందుకు నేను ఎంతో కృతజ్ఞురాలను. నాన్నగారి అడుగుజాడలలో నడవగలుగుటకు యేసయ్య నాకు సహాయం చెయ్యాలని నిత్యం యేసయ్యకు ప్రార్థిస్తున్నాను. ఇలా నాన్నగారి జ్ఞాపకాలను గురించి వ్రాయుటకై అవకాశము ఇచ్చిన ప్రకాశ్‌రెడ్డి అన్నగారికి నా హృదయ పూర్వక వందనములు.

దేవుడు ప్రతీదీ ఉద్దేశిస్తాడు మన మంచికే
నాటి యోసేపు దేవుడే – నేడూ మన దేవుడు
శ్రమలను అడ్డుపెట్టడు
విశ్వాసం ద్వారా ఇస్తాడు విమోచన
ఆదిలోనే అంతాన్ని చూస్తాడు
ప్రేమతో నీలో ఒక ప్రయోజనం చూస్తాడు
ఆయన చేతిలో చేయి కలిపి సాగిపో
కృపా ఐశ్వర్యాలు నీ కంటబడేవరకు

✦ ✦ ✦

**నిరాడంబరుడు** (శ్రీమతి సులోచన వెంకటరెడ్డి, నాల్గవ కుమార్తె, నంధ్యాల గారి మాటలలో) :–

నేను మా తల్లిదండ్రులకు ఏడవ సంతానము. నాన్నగారు మమ్ములను ఎప్పుడూ కొట్టడం, తిట్టడం ఎరుగము. ఆయనంటే చాలా గౌరవభక్తులతో మెలిగే వారము. కార్యనిర్వహణ దీక్ష కలవారు. పేద ప్రజలయెడల జాలి, కరుణ కలవారు. పేదవారిని ఎంతోమందిని చేరదీసి వారికి సహాయము చేసేవాడు.

మేము ఆయనలో ఓర్పు, ప్రేమ, దయ, క్రమ శిక్షణ, క్రమబద్ధత చూశాము. అవి కొంత పాటించగలుగు చున్నామంటే ఆయన అడుగుజాడలలో నడిచే ప్రయత్నమే! ప్రతిరోజు కుటుంబ ప్రార్థనలో మాకు చాలా మంచి విషయాలు బోధించేవారు. ఆయన చివరిదినాల్లో ఆరోగ్య పరిస్థితి క్షీణించినప్పటికీ, ప్రతిరోజు ప్రపంచములో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలన్న తపన ఎక్కువగా ఉండేది. వార్తలు బాగా వినేవారు. ఆయన ప్రపంచశాంతిని కోరుకునే వారు. మా తండ్రిగారు నిరాడంబర జీవి. ఆయన అజాత శత్రువు అనడంలో అతిశయోక్తి లేదు.

**(సశేషం)**

# రెవ. డా॥ యం. యస్. శాంతవర్ధన్ గారి సాక్ష్యము

ఆపత్కాలమున నీవు నన్నుగూర్చి మొఱ్ఱపెట్టుము. నేను నిన్ను విడిపించెదను. నీవు నన్ను మహిమ పరచెదవు అని ప్రభువు – కీర్తన 50వఅధ్యాయము 15వ వచనములో వాగ్దానము ఇచ్చాడు కదా!

అలాగే నేనొకసారి హైదరాబాద్‌లో అద్భుతమైన సభలు ముగించుకొని ఆ తెల్లవారుజామున సికింద్రాబాద్‌కు జీపులో బయలుదేరితిని. ఎందుకంటే అదేరోజు అదిలాబాద్ జిల్లా రామకృష్ణాపురములో నాకు మీటింగు ఉండినది. కాబట్టి ఎ.పి.ఎక్స్‌ప్రెస్‌లో మంచిర్యాల వరకు ప్రయాణించి అక్కడనుండి కారులో రామకృష్ణాపురం వెళ్ళడానికి నిర్ణయం జరిగింది. నా రెండవ కుమారుడైన జాకబ్ జయంత్ వర్ధన్ ఇంకొక జీపులో వెన్నంటి వచ్చుచుండెను. అప్పటికి రైలుకు చాలా ఆలస్యము అయింది.

ఎ.పి. ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫారం నెంబరు ఒకటిమీద ఉండునని చెబితే "నేను ప్లాట్‌ఫారం మీదకు వెళ్ళిన వెంటనే ఏదో ఒక కంపార్టుమెంటులో దూసుకొని వెళ్తాను. మీరుకూడా ఆ సమయాన్ని బట్టి ఏదో ఒక కంపార్టు మెంటులోకి వెళ్ళండి" అని చెప్పాను. మంచిర్యాలలో అందరం కలుసుకుందామని చెప్పాను.

నా వెనుక వచ్చుచున్న జీపు, మా బృందం సభ్యులతోపాటు విస్తారమయిన మ్యూజిక్ సామాగ్రి ఇతర వస్తుసామాగ్రి ఉండినది. నేనప్పుడు లుంగీలో ఉన్నాను. షర్టు జేబులో కొంత చిల్లర మాత్రం ఉన్నది. నా పర్సు కూడ బ్రీఫ్‌కేసులో పెట్టి జీపులో ఉంచాను.

నేను సికింద్రాబాదు స్టేషన్‌లో జీపు దిగాను. మొదటి నెంబరు ప్లాట్‌ఫారం మీద ఉండే రైలు కదలటానికి సిద్ధపడిపోయింది. వెంటనే నేను ఒక రైలు పెట్టెలోనికి దూసుకొని వెళ్ళి కూర్చోవడం, రైలు బయలుదేరిపోవడం రెండూ ఒకేసారి జరిగిపోయాయి.

నా వెనుక వచ్చినవారు ఏమయిపోయారో నాకు తెలియదు. వారివద్దే టిక్కెట్లన్నీ ఉన్నాయి. కొన్ని నిమిషాలు గడిచేసరికి అసలు విషయం తెలిసి నేను గతుక్కుమన్నాను. ఎందుకంటే అది ఎ.పి. ఎక్స్‌ప్రెస్ కాదు. బెంగుళూరు నుండి న్యూఢిల్లీ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్. అది నాగపూర్ వరకు ఎక్కడా ఆగదని చెప్పారు. ఒక నిమిషం కంపించి పోయాను. రామకృష్ణాపురం మీటింగ్‌కు పోలేను అనుకున్నాను. పోనీలే నాగపూరు నుండి తిరిగిరావచ్చు అంటే ఆ బండి నాగపూర్ చేరేసరికి సాయంత్రం అవుతుంది అన్నారు. నాకేమి చెయ్యాలో తెలియలేదు. ప్రార్థించాను. తలతిరిగిపోతున్నట్లు అనిపించింది.

రైలులో ఉన్న క్యాంటీన్ కంపార్టుమెంటుకు వెళ్ళి జేబులో ఉన్న చిల్లరతో కనీసం కాఫీ అయినా కొనుక్కొని త్రాగుదామనుకున్నాను. అయితే టిక్కెట్‌లోనే ఆహార పానీయాల రేటు వసూలు చేస్తారు, ప్రత్యేకముగా ఇక్కడ ఏదీ అమ్మరని వారు చెప్పారు. నా తలితిరిగిపోయింది. అంతలోనే టికెట్ కలెక్టరు వచ్చాడు. నేను టిక్కెట్ లేకుండా ప్రయాణం చేస్తున్నందున 'ఐదువేలరూపాయలు చెల్లించాలి. లేకుంటే నాగపూర్ పోలీసులకు అప్పగించాల్సి ఉంటుంద'ని బహు కఠినముగా మాట్లాడాడు.

అతను ఉత్తర భారతదేశమునకు చెందినవాడు. ఇంగ్లీషులో మాట్లాడితే కొంచెం అతనికి కోపం వచ్చి నట్లుంది. తెలుగు అతనికి బొత్తిగా రాదు. హిందీలో సంగతంతా వివరించాను. ఐదువేలరూపాయలు విలువచేసే వాచ్ తీసుకోమన్నాను. ఊరెళ్ళిన తర్వాత డబ్బులు పంపుతా నన్నాను. అతను సరేనన్నాడు.

నాకేమి చెయ్యాలో పాలుపోలేదు. మౌనంగా లోలోపల ప్రార్థించాను. దేవుడతని మనసు కరిగించాడు. క్యాంటీన్ వారికి నాకు టిఫిన్, కాఫీ ఇవ్వాలని ఆదేశించాడు. కాజీపేటలో రైలు ఆగుతుందా? అని అడిగాను. ఎంత మాత్రం ఆగదని చెప్పారు. నేను ట్రైన్ తలుపుతియ్యబోతే

క్యాంటీన్‌లోని వారందరు పెద్దగా కేకలు వేశారు. నువ్వు బండిలో నుండి దూకితే నీ శరీరం తునాతునకలైపోతుంది అన్నారు.

వారు నాకు టిఫిన్ సిద్ధం చేస్తుండగానే ప్రక్క కంపార్ట్‌మెంటులో నుండి కిటికి గుండా బయటకు చూశాను. రాజధాని ఎక్స్‌ప్రెస్ మహావేగంగా దూసుకొని పోతుంది. దాని వేగానికి రాళ్ళు పగిలి ఎగిరెగిరి పడుతున్నాయి. వాళ్ళు చెప్పిన మాట నిజమే అనుకొన్నాను.

కీర్తన 50:15 వచనములో ఉండే వాగ్దానము ఎత్తిపెట్టి ప్రార్థనచేశాను. దొంగలాగా నెమ్మదిగా ఆ కంపార్టుమెంటులోని తలుపు బోల్టుతీశాను. కాజీపేట సమీపిస్తోంది. ఆ రైలు అక్కడ ఆగదని నాకు తెలుసు. అయితే సాయంత్రం మీటింగు ఎట్లా? నా కొరకు ఎదురుచూసే వేలాది ప్రజలు నిరాశకు గురికారా? నా వెంబడి వచ్చే మా సిబ్బంది గందర గోళంలో పడిపోరా? అనుకున్నాను. అంతలోనే కాజీపేట స్టేషన్ వచ్చింది.

యేసునామములో ఈ ట్రైన్ ఇక్కడ ఆగిపోవాలని గట్టిగా కేక వేసి తలుపుతీశాను. ఆశ్చర్యం! మహా అద్భుతం! ఆ రైలు ఒక్కపాటున కేవలం కొన్ని సెకెండ్లు మాత్రమే నిలిచింది. నేను వెంటనే దిగాను. రైలు వెంటనే బయలుదేరి పోయింది.

స్టేషన్‌లో ఉండే జనమంతా నా చుట్టు మూగారు. ఆ మహాసృష్టికర్తయైన దేవుడు, ఆశ్చర్యకరుడైన దేవుడు – యేసుప్రభువే ఆ రైలును ఒకే ఒక్కక్షణం ఆపి నన్ను క్రిందికి దింపి మళ్ళీ ఆ ట్రైన్ ముందుకు త్రోశాడు.

దేవునికే మహిమ! ఆరోజు సాయంత్రం అద్భుతమైన సభ జరిగింది. అనేక ఆత్మలు రక్షించబడ్డాయి. అనేకమంది రోగులు కనీవినిఎరుగని స్వస్థతలు పొందుకొని స్టేజిపైకి వచ్చి సాక్ష్యము చెప్పారు.

**సభలు విజయవంతం కావాలంటే ముందు సేవకుల జీవితాలలో అద్భుతాలు జరగాలి. ముందుగా వారు దేవుని అద్భుతాలను తమ జీవితాలలో చూడాలి.**

**(సమాప్తం)**

**28 వ పేజి తరువాయి భాగం**

ప్రభువు. మహిమ, ఘనత, ప్రభావములు, ప్రభువునకే చెల్లును గాక!

అయితే స్త్రీలు పిల్లలను కని, వారిని దేవునియందు భయభక్తులలో పెంచగలిగినపుడే అది వరం అవుతుంది. లేకపోతే అది శాపంగానే ఉండిపోతుంది. ప్రతి స్త్రీ ఇది మర్చిపోకూడదు. స్త్రీ పిల్లలను కంటేనే తల్లికాదు. మాతృత్వం అనేది ప్రతి స్త్రీకి జన్మహక్కు. ఇంట్లో తల్లిలేనపుడు చిన్న బాలిక ఉన్నాకూడా ఇల్లంతా చక్కబెట్టగలుగుతుంది, వండుతుంది, వడ్డిస్తుంది. ఇంట్లో చంటి పిల్లలుంటే కూడా తినిపించి, ఆడించి, లాలించి జోకొడుతుంది, స్త్రీకి సహజమైనది తల్లి గుణం. అది దేవుడిచ్చిన వరం.

మదర్ తెరిస్సా బిడ్డలను కనిన తల్లికాదు. అయినా ఆమె లక్షలమంది బిడ్డలను చేరదీసి, సేదదీర్చి, ఆదరించి, ఆదుకొంది. అందుకే ప్రతి స్త్రీ తన బిడ్డలను మాత్రమేగాక ఇరుగుపొరుగువారిని కూడా సరియైన మార్గంలో నడిపించే బాధ్యతవహించి నడిపించి ప్రార్థించాలి. అప్పుడే సంఘంలోనూ, సమాజంలోనూ, దేశంలోనూ, ప్రపంచములోను శాంతి, సమాధానాలు నెలకొనివుంటాయి. ఈనాటి బాలలే కదా రేపటి పౌరులు! ఈనాటి చిన్నలే రేపటి సంఘపెద్దలు! వారిని సంఘ సేవకులుగా, సంఘకాపరులుగా, సంఘనాయకులుగా తీర్చిదిద్ది మన సంఘాన్ని మనమే చక్కబెట్టుకోవడం చాల ముఖ్యమైన అవసరం.

వాక్యంలో చాలామంది స్త్రీలను గూర్చి వ్రాయ బడింది. కొందరు తమబిడ్డలద్వారా దేవుని మహిమపరచారు, కొందరు దేవుని దుఃఖపరిచారు. అందుకే వాక్యంలోని వనితల గూర్చి పఠించి, ధ్యానించి మన జీవితాలను చక్కదిద్దుకొని శాపాలను వరాలుగా మార్చుకోవడం అవసరమైయుంది. ప్రతి స్త్రీ తనశాపాన్ని వరంగా మర్చుకొని తన బిడ్డలను చక్కదిద్దు కొనగలిగిన నాడు మన సంఘాలు సజీవంగా, బలిష్టంగా ఉండి అనేకులను దేవునియొద్దకు నడిపించే సంఘాలుగా ఉండగలవు. పరిశుద్ధాత్మ దేవుడు మనలనందరిని సరియైన మార్గంలో నడిపించును గాక!

**(సశేషం)**

# లియో టాల్‌స్టాయ్

2

**వెఱ్ఱివాడు - ఇవాన్**

ఒకానొక దేశములో ఒక ధనవంతుడైన రైతు ఉండేవాడు. అతనికి ముగ్గురు కుమారులు. పెద్దవాడు సిమియోను – సైనికుడు. రెండవవాడు టెర్రాస్ (లావుగా ఉంటాడు). మూడవవాడు ఇవాన్ (వెఱ్ఱివాడు). మిలానియా అనే కుమార్తె పుట్టుకతో మూగది. సిమియోను సైన్యములో చేరాడు. టెర్రాస్ పట్టణంలో వ్యాపారి అయ్యాడు. ఇవాను అతని చెల్లెలు ఇంటివద్ద పొలంపని చేస్తుండేవారు.

సిమియోను ధనవంతుడయ్యాడు కాని అతని సంపాదన అంతా అతని భార్య తగలేస్తుండేది. ఒకరోజు అతను తన తండ్రివద్దకు వెళ్ళి ఆస్థిలో భాగము అడిగాడు. అప్పుడతని తండ్రి ఈ ఆస్థి అంతా నీ తమ్ముడు ఇవాన్, మిలానియాల కష్టార్జితము అన్నాడు. అందుకు పెద్దవాడు 'నిజమే కాని ఇవాన్ వెఱ్ఱివాడు. అతని చెల్లి మూగది. వారికి ఈ ఆస్థి ఎందుకు?' అన్నాడు. తండ్రి ఇవాన్‌ను పిలిచి 'ఏం చేద్దాము?' అన్నాడు. 'అతని భాగము అతనికివ్వండి' అని ఇవాన్ అన్నాడు. పెద్దన్న తనభాగం తీసుకొని వెళ్ళిపోయాడు.

టెర్రాస్ ధనవంతురాలిని పెండ్లి చేసుకొని ధనవంతుడైనాడు. కాని వారి కోరికలు తీర్చుకోవడానికి ఆ డబ్బు సరిపోలేదు. అతను తండ్రివద్దకు వచ్చి ఆస్థిలో భాగం అడిగాడు. తండ్రి పెద్దవాడికి చెప్పినట్లే చెప్పాడు. 'నిజమే కాని ఇవాన్ వెఱ్ఱివాడు, అతనిని ఎవరు పెండ్లి చేసుకోరు. అతని చెల్లెలు కూడా దేనికి పనికిరానిది. నాకు ధాన్యములో సగం ఇవ్వండి, ఆ నల్లని ఎద్దును ఇవ్వండి. ఇంకేమి వద్దు' అన్నాడు.

'అలానే' అని ఇవాన్ అతను కోరినవి ఇచ్చి తను, తన తల్లిదండ్రులు, చెల్లెలు ఒక ముసలి ఆవు – పాతఇంట్లో నివశించసాగారు.

ఇదంతా గమనిస్తున్న పెద్ద సైతానుకు చాలా విచారము కలిగింది. అన్నదమ్ములు ఆస్థి విషయంలో ఎటువంటి తగాదా పడకుండా విడిపోయారే? అని విచారించి, తన ముగ్గురు పిల్లలను (చిన్న సైతానులను) పెద్దగా పిలిచింది. 'ఆ గొప్ప రైతు కుటుంబములోని వారంతా సంతోషంగా విడిపోయి హాయిగా ఉన్నారు. నాకిదేమి నచ్చలేదు. మీరు ముగ్గురు బయలుదేరి ఆ అన్నదమ్ములు ఒకరినొకరు కొట్లాడుకొని బాధపడే విధంగా చెయ్యాలి' అన్నది. అప్పుడు ఈ మూడు చిన్న సైతానులు ఒక చోట కూడుకొని చాలా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చారు. ఒక సమయము ఏర్పాటు చేసుకొని ముగ్గురు బయలుదేరి వారి పని సాధించి మళ్ళీ ఇక్కడికే రావాలి. అప్పుడు ఎవరికయినా ఎక్కువ సహాయం కావాలంటే మిగిలినవారు అతనికి సహాయం చెయ్యాలి.

కొన్నిరోజుల తర్వాత మూడు చిన్న సైతానులు కలుసుకున్నాయి. మొదటిది ఇలా చెప్పింది "నేను పెద్దవాడు సిమియోను దగ్గరకి వెళ్ళి అతనిలో గొప్పవాడిని కావాలని, పేరు ప్రఖ్యాతలు సంపాదించాలనే ఆశ పుట్టించాను. అతను రాజు దగ్గరకు వెళ్ళి సైన్యము నా కప్పగించండి. నేను పిర్కి రాజ్యము మీద దండెత్తి కొల్లగొట్టి తెస్తాను అన్నాడు. రాజు అతనిని సైన్యాధ్యక్షునిగా చేసి పంపించాడు. నేను అతని విరోధి రాజు దగ్గరకు వెళ్ళి గడ్డిమోపులని గొప్ప సైన్యంగా మార్చాను. యుద్ధంలో సిమియోను ఓడిపోయాడు. రాజు గారికి కోపంవచ్చి అతని ఆస్తినంతా తీసుకొని అతనిని దేశబహిష్కరణ గావించాడు. ఇప్పుడు అతను తన తండ్రి వద్దకు వస్తాడు" అని చెప్పాడు.

రెండవ సైతాను ఇలా చెప్పింది "నా పని చాల సులువు. టెర్రాస్ ధనవంతుడే! మంచి వ్యాపారవేత్త. కాని నేను అతని మెదడులో దూరి అతనికి ఆశ పెద్దది చేశాను. వెంటనే అతను తన దగ్గరున్న డబ్బు, బంగారం అంతా పెట్టుబడి పెట్టి వ్యాపారం పెద్దది చేసాడు. ఇప్పుడు అతను ఏమి లేనివాడై తన తండ్రి దగ్గరకు వస్తాడు" అన్నాడు.

మూడవ సైతాను "నాపని అలా జరగలేదు. నేను ఇవాన్ దగ్గరకు వెళ్ళి, అతను త్రాగే నీళ్ళలో చేరి అతని

కడుపులో నొప్పి కలగటం ప్రారంభించాను. అతను కొంచెంసేపు బాధపడి మరలా పొలం దున్నడానికి వెళ్ళాడు. నేను పొలంలో చేరి, నేలను సిమెంటులాగ గట్టిగా చేశాను. అతని నాగలి విరిగిపోయింది. అయినా అతను ఇంకొక నాగలి కట్టి దున్నుతున్నాడు. నేను నేలను ఇంకా గట్టిగా చేస్తుంటే ఆ నాగలి నా వ్రేళ్ళను గాయపరచింది. అతను తన పని విడువలేదు. కనుక మీరిద్దరు నాకు సహాయము చేయుటకు ఇవాన్ దగ్గరకు రండి" అని పిలిచింది.

✢ ✢ ✢

మరునాడు ఆ కడుపు నొప్పితోనే ఇవాన్ పొలం దున్నడం ప్రారంభించాడు. చాలా కష్టపడుతున్నాడు. చిన్న సైతాన్ ఓ చెట్టు వేరులాగ మారి నాగలిని పట్టింది. ఇవాన్ ఆశ్చర్యపోతూ ఆ వేరును బయటకులాగి, దాన్నే నరక బోయాడు. అప్పుడు ఆ సైతాన్ 'నన్ను చంపవద్దు. నీకు సహాయం చేస్తాను' అని ఏడ్చింది. 'నా కడుపులో నొప్పి పోయేటట్లు చెయ్యి' అన్నాడు. ఆ సైతాను కొన్ని మూలికలను ఇచ్చింది. ఇవాన్ వాటిలో ఒకటి మ్రింగగానే ఆ కడుపునొప్పి పోయింది. మిగిలిన మూలికలను జేబులో వేసుకొని 'ఇక వెళ్ళు దేవుడి మీద ఆన – ఇక రావద్దు' అన్నాడు. దేవుడు అనేమాట వినగానే పెద్దగా మెరిసి, నేలలోకి వెళ్ళిపోయింది. అక్కడ ఒక రంధ్రం ఏర్పడింది. ఇవాన్ పని ముగించుకొని సంతోషంగా ఇంటికి వెళ్ళాడు.

ఇవాన్ ఇంటికి వచ్చేటప్పటికి అతని పెద్దన్న, వదిన విచారంగా కూర్చుని ఉన్నారు. పెద్దన్న జరిగిన సంగతంతా చెప్పి 'మాకు సహాయము చెయ్యి, నేనేదయినా బ్రతుకుదెరువు చూసికొనేవరకు' అన్నాడు. 'సరే అలానే ఉండండి' అన్నాడు ఇవాన్. భోజనం దగ్గర వారు కూర్చున్నప్పుడు, పెద్దవదిన ముఖం ఇబ్బందిగా పెట్టింది.

అప్పుడు పెద్దన్న 'ఇవాన్! నీ గుడ్డలవాసన మీవదిన భరించలేదంట, అక్కడ కూర్చో' అన్నాడు. అప్పుడు ఇవాన్ 'చాలామంచిది. నేను కూర్చుని తినే తీరికలేదు' అని రొట్టె జేబులోపెట్టుకొని పొలం వెళ్ళాడు.

మొదటి సైతాను ఆఖరివానికి సహాయం చెయ్యడానికి వచ్చింది. కాని చిన్న సైతాను కనిపించలేదు. నేలలో ఓ రంధ్రము కనపడింది. పరిస్థితి అర్థం చేసుకొని ఇవాన్ కోస్తున్న పంటలో దూరి ఆ పంట తెగకుండా చేసింది. అప్పుడు దాని తోక తెగిపోయింది. సాయంకాలం వరకు పనిచేసి ఇవాన్ ఇంటికి వెళ్ళాడు. తెల్లవారుజామున చీకటితో వచ్చి, పని ప్రారంభించాడు. కంకులు దుళ్ళ కొట్టసాగాడు.

ఆ గింజలను ఇంటికి తీసుకొని వెళ్ళడానికి బండి కట్టుకొని తన చెల్లెలితో వచ్చాడు. ఆ గింజలలో దాక్కున్న సైతాన్ వీపుమీద ఇవాన్ చెయ్యిపడింది. ఎంత వదిలించుకోవాలని చూసినా సాధ్యము కాలేదు. ఇవాన్ చేతిలో చిక్కింది.

'నువ్వా సైతాన్! మళ్ళీ వచ్చావా?' అని గట్టిగా కొట్టబోయాడు. 'నన్ను వదులు, నేను వేరే సైతాన్ని. నీకు సహాయం చేస్తాను' అని ఏడ్చింది సైతాన్. 'ఏమి చేస్తావు?' అన్నాడు. 'నీకు గొప్ప సైన్యం ఇస్తాను' అన్నాడు. 'వాళ్ళు పాటలు పాడుతారా?' అన్నాడు. 'ఓ పాడుతారు, ఆ గడ్డి అంతా ఇక్కడ వెయ్యి' అన్నది. అలానే చేశాడు. అప్పుడు ఆ గడ్డి అంతా పెద్ద సైన్యమై బాండ్ వాయిస్తూ పాటలు పాడసాగారు.

'నాకు వీరితో పనిలేదు. వీరిని మళ్ళీ గడ్డిగా మార్చు. నేను కోరినప్పుడు సైన్యంగా మారాలి' అన్నాడు. 'అలానే!' అని ఆ సైన్యాన్ని గడ్డిగా మార్చింది. 'నన్ను వదులు, వెళ్తాను' అన్నది. 'దేవుడి పేరు మీద – మరలా రావద్దు' అన్నాడు. దేవుని పేరు వినగానే ఆ సైతాను పెద్దగా మెరిసి నేలలో దూరిపోయింది. అక్కడ ఒక రంధ్రము ఏర్పడింది.

అతను ఇంటికి వచ్చేటప్పటికి టెర్రాస్, అతని భార్య దిగులుగా కూర్చునివున్నారు. 'తమ్ముడు! మేము కష్టంలో ఉన్నాము. మరలా సంపాదించుకొనేటంత వరకు ఉండనివ్వు' అన్నాడు. 'సంతోషంగా ఉండండి' అన్నాడు ఇవాన్. కాని అతని దుస్తుల వాసనకి ఆ వదిన బాధపడి పోతుంది. 'తమ్ముడు! నీ దుస్తులవాసన మీవదినకు ఇబ్బంది కరంగా ఉంది' అన్నాడు. 'ఓ అలాగే! నేను పశువులకు మేతవెయ్యాలి' అని రొట్టె ఒకటి బయటకు తీసుకొని వెళ్ళిపోయాడు.

రెండవ సైతాను ఇవాన్ను వెదుకుతూ వచ్చింది.

అక్కడ తన ఇద్దరు సహోదరులు కనబడలేదు. కాని నేలలో రెండు రంధ్రాలు కనిపించాయి. సంగతి అర్థం చేసుకొని ఇవాన్ దగ్గరకు వచ్చింది. ఇవాన్ గొడ్డలితో చెట్టు నరుకు తున్నాడు – తన అన్నలిద్దరికి రెండు ఇండ్లు కట్టాలని. అయితే ఈ సైతాను ఆ చెట్లని బలంగా ఊపుతూ ఉంది. అయినా అతను కష్టపడి నరుకుతు అలసిపోయి విశ్రాంతి తీసుకోసాగాడు. సైతాన్ తనపని బాగుంది అనుకొని ఓ కొమ్మమీద పండుకొని నిద్రపోసాగింది. ఇంతలో ఇవాన్ మరలా ఓ చెట్టు నరికాడు. ఆ చెట్టు పడిపోతూ సైతాన్ మీద పడింది. ఇవాన్ అది చూచి సైతాన్ని గొడ్డలితో నరకబోయాడు. 'మళ్ళీ వచ్చావా?' అన్నాడు.

'నేను వేరేదానిని, నన్ను చంపకు, నీకు కావలసి నంత బంగారం ఇస్తాను. చూడు – ఈ రెండు ఆకులు రెండు చేతులమధ్య పెట్టుకొని నలుపు' అన్నది. అలా నలుపు తుంటే బంగారం ముక్కలుగా పడసాగింది. 'ఈ బంగారం ముక్కలు పిల్లలు ఆడుకోవడానికి పనికివస్తాయి' అన్నాడు. 'నన్ను వదులు వెళ్తాను' అన్నది. 'దేవుడి పేరుమీద – ఇంక రావద్దు' అన్నాడు. వెంటనే మెరుపు మెరిసింది. ఆ సైతాన్ నేలలోకి వెళ్ళిపోయింది. అక్కడ ఓ రంధ్రం ఏర్పడింది.

✢ ✢ ✢

పెద్దన్న ఇవాన్‌తో 'నా దగ్గర సైన్యముంటే మరలా నేను గొప్పవాడిని అవుతాను' అన్నాడు. 'అలా అయితే నేను సైన్యము ఇస్తాను' అని ఇవాన్ ఓ మూటగడ్డితో సైన్యము చేసి ఇచ్చాడు.

ఇది చూసి టెర్రాస్ 'నా దగ్గర బంగారం ఉంటే నేను బాగా బ్రతుకుతాను' అన్నాడు. ఇవాన్ ఎండిన ఆకులతో బంగారం చేసి అతనికి ఇచ్చాడు.

తర్వాత ఇద్దరు అన్నలు ఒక చోట చేరి 'నీ దగ్గర ఉన్న డబ్బు కొంత నాకు ఇవ్వు. అది నా సైన్యం పోషణకు సరిపోతుంది. నా సైన్యంలో కొంత నీకు ఇస్తాను, నీ ఆస్థిని కాపాడుతుంటారు' అని పెద్దన్న అన్నాడు. తర్వాత ఇద్దరు అన్నదమ్ములు ఐశ్వర్యవంతులై పరిపాలకులయ్యారు.

ఇవాన్ తన తల్లిదండ్రులను, చెల్లెలిని పోషిస్తూ సంతోషంగా ఉన్నాడు. ఒకరోజు వాళ్ళ పెంపుడు కుక్క చాల పెద్దదయి చనిపోయేలా అయింది. ఇవాన్ దాన్ని ఎత్తుకొని పంచలోనికి తీసుకొని వచ్చాడు. దానికి రొట్టె పెడుతున్నాడు. సైతాను బిడ్డ ఇచ్చిన చెట్టు మూలిక అతని జేబులో నుండి క్రిందపడింది. ఆ కుక్క దానిని మ్రింగి వేసింది. అంతే! వెంటనే లేచి హుషారుగా గెంతటం ప్రారంభించింది. ఇవాన్ తల్లిదండ్రులు కూడ ఈ సంగతి చూశారు.

ఆ రోజుల్లో ఆ దేశరాజుగారి ఏకైక కుమార్తెకు చాలా జబ్బు చేసింది. ఎన్ని వైద్యాలు చేసినా బాగుపడలేదు. అప్పుడు ఆ రాజు ఎవరైనా తన కుమార్తెను స్వస్థపరిస్తే, అతను ఒంటరివాడై యుంటే తన కుమార్తెను ఇచ్చి పెండ్లి చేస్తాను' అని చాటింపు వేయించాడు. ఇవాన్ వెళ్ళి ఆ రాజ కుమార్తెకు ఆ మూలిక ఇచ్చినపుడు ఆమె బాగుపడింది. అప్పుడు ఇవాన్‌కి రాజకుమార్తె భార్య అయింది. ఇవాన్ తల్లిదండ్రులను, చెల్లెలిని రాజభవనంలోకి తీసుకొనివెళ్ళాడు.

రాజుగారు చనిపోయిన తర్వాత ఇవాన్ తన రాజవస్త్రాలు తీసివేసి పొలంపని ప్రారంభించాడు. దేశమంతా ఇవాన్ వెర్రివాడు అనేవారు. 'ఏమండి! మిమ్మల్ని అందరు వెర్రివాడు అంటున్నారు' అని అతని భార్య అన్నది. 'అంటే ఏమిటే' అన్నాడు. కాని అతని భార్యకు ఒక సామెత గుర్తుకు వచ్చింది. సూది వెంబడి దారం వెళ్ళాలి అనేది. అప్పుడు రాజకుమారి కూడ తన ఖరీదయిన దుస్తులు మార్చి పొలంలో పనికి వెళ్ళి కూర్చునేది. కొంతకాలానికి వారిద్దరు అన్యోన్యంగా జీవించసాగారు.

ఇవాన్ ఈ విధముగా వెర్రివాడై రాజ్యాన్ని పరిపాలి స్తున్నాడని ఆ దేశంలోని గొప్పవారు, చదువుకున్నవారు, వేరే దేశానికి వలస వెళ్ళిపోయారు. వెర్రివారు మాత్రం ఇవాన్‌ని రాజుగా గుర్తించి, వారుకూడా కష్టపడి పొలం పని చేయసాగారు. అందరు సమాధానముగా, సంతోషంగా జీవించసాగారు.

ఇప్పుడు ఈ మూడు చిన్న సాతానుల తల్లియైన పెద్ద సాతాను తన బిడ్డలకొరకు వేచివుండి విసిగిపోయి తనే బయలుదేరింది. పెద్దవాడైన సిమియోను దగ్గరికి ఓ సైన్యాధికారివలె వచ్చింది. అతనితో మాట్లాడి అతనిని

సైన్యాధికారిని చేసారు. ఆ సైతాను తుపాకులను విపరీతము గా తయారుచేయించింది. అన్నిరకాల మారణహోమాలు చేయించి ప్రక్కనున్న రాజుతో యుద్ధానికి బయలుదేరారు. అక్కడ జయము వచ్చింది. ఇక సిమియోను సంతోషంతో తన ఆదాయముతో ఆయుధాలను సంపాదించి దేశము లోని యవ్వనస్తులను, ఆడవారినికూడా యుద్ధంలో చేర్చారు. మరో దేశముమీద యుద్ధానికి బయలుదేరారు.

సాతాను అదే సమయములో శత్రురాజు మెదడు లో ప్రవేశించి గాలిలో ఎగిరే విమానాలను, దూరప్రాంతా లకు బాంబులు వేసే రహస్యాన్ని నేర్పించింది. అందువలన సిమియోను యుద్ధంలో పూర్తిగా ఓడిపోయాడు.

సాతాను అక్కడినుండి అతని తమ్ముడు టెర్రాస్ వద్దకు చేరింది. పెద్ద వాణిజ్యవేత్తగా అతనితో డబ్బంతా ఖర్చు చేయించింది. గొప్ప లాభాలు తెచ్చాడు. ఆ దెబ్బతో టెర్రాస్ సంతోషంతో తన దగ్గర ఏమి లేకుండా వ్యాపారంలో పెట్టాడు.

టెర్రాస్ ఓ పెద్ద భవనసముదాయం కట్ట నారంభిం చాడు. సగము పని జరిగిన తర్వాత పనివారు రావడం మానేశారు. ఎంత డబ్బు ఇచ్చినా పనికి రావడంలేదు. సంగతి విచారిస్తే ఈ వాణిజ్యవేత్త పనివారికి విపరీతమయిన కూలి ఇచ్చి టెర్రాస్ పనిని పాడుచేశాడని తెలిసింది. కొంత కాలానికి టెర్రాస్ పూర్తిగా ఓడిపోయాడు. ఆ సమయంలో సిమియోను టెర్రాస్ దగ్గరికి వచ్చి 'నాకు సహాయం చెయ్యమ'న్నాడు. 'నేను అన్నం తిని చాలారోజులు అయింది. నీకెలా సహాయపడగలను?' అన్నాడు టెర్రాస్.

ఆఖరుగా పెద్దసాతాను ఇవాన్ దగ్గరికి ఓ సైనికాధికారిగా వచ్చాడు. 'సైన్యము లేకుండా రాజ్యము ఎలా ఏలుతావు?' అన్నాడు. 'నాకు అనుమతి ఇవ్వు, నీకు పెద్ద సైన్యము తయారుచేస్తాను' అన్నాడు. ఇవాన్ 'సరే! తయారుచెయ్యి' అన్నాడు.

సాతాను దేశములో అంతా తిరుగుతూ 'సైన్యము లో చేరండి, గుండు గీయించుకోండి, మీకు ఎర్ర టోపీలు ఇస్తాను' అని చెప్పనారంభించాడు. (ఆ దేశములో సైనికులు గుండు గీయించుకుంటారు). 'మీకు మంచి బ్రాందీ ఇస్తాను' అన్నాడు. అప్పుడు వెఱ్ఱివారయిన ఆ దేశప్రజలు 'మేము త్రాగే బ్రాంది, ఓడ్కా మా ఇంట్లోనే తయారవుతుంది. మేము ధరించే టోపీలు మా అక్కచెల్లెల్లే తయారుచేస్తారు' అని చెప్పారు.

'నీ ప్రజలు సైన్యములో చేరడానికి ఇష్టపడడం లేదు. నేను వారిని బలవంతముగా సైన్యములో చేరుస్తాను' అన్నాడు. ఇవాన్ – 'సరే అలానే చెయ్యి' అన్నాడు.

సాతాను దేశములోనికి వెళ్ళి 'సైన్యములో చేరని వారినందరిని చంపేస్తాను' అన్నాడు. అప్పుడు వారు 'సైన్యములో చేరినా చచ్చిపోవడానికే కదా! కాబట్టి మమ్మల్ని నువ్వే చంపు' అన్నారు.

'ఓరి పిచ్చివాళ్ళులారా! యుద్ధంలో సైనికుడు చావవచ్చు, బ్రతకవచ్చు. కాని ఇప్పుడు నేను ఖచ్చితముగా చంపుతాను' అన్నాడు. తర్వాత అందరు ఇవాన్ దగ్గరికి వెళ్ళారు. 'మేము సైన్యములో చేరకుంటే నువ్వు చంపుతావా?' అని అడిగారు. 'ఓరి వెఱ్ఱివారలారా!' అని నవ్వి, 'నేను మిమ్మల్ని చంపేటటువంటి వెఱ్ఱివాడనా? అది మీ ఇష్టం' అన్నాడు. 'అయితే మేము సైన్యములో చేరము' అన్నారు.

సాతాను తన పన్నాగములన్నీ ఫలించలేదని ప్రక్క రాజ్యములోని రాజుతో చేరి, ఇవాన్ రాజ్యము మీదికి యుద్ధానికి వచ్చాడు. ఇవాన్ 'వాళ్ళని రానివ్వండి' అన్నాడు.

సైనికులు వచ్చి ధాన్యము, డబ్బు దోచుకోవడం ప్రారంభించారు. స్త్రీ పురుషులందరు నిలబడి చూస్తున్నారు. కాని ఎవ్వరు వారిని వారించలేదు. ఈ సంగతి వారి రాజుకు తెలిసి, 'అందరిని హింసించండి' అన్నాడు. సైనికులు మనుష్యులను హింసిస్తుంటే, వారు ఏడుస్తూ 'మీరు కూడా మాతోవుండి మాలా సంతోషంగా వుండండి. మీకు కావాలంటే ఇంకా ఇస్తాము' అన్నారు. అప్పుడు ఆ సైనికులం దరు హింసను మాని అక్కడే ఉండిపోయారు.

తర్వాత సాతాను ఓ గోతాము నిండా బంగారం, నాణాలు తీసుకొని ఓ పెద్ద మనిషి వేషంలో ఇవాన్ దగ్గరికి వచ్చి 'నీ మంచితనమునకు బహుమతిగా మంచి సౌధాలు నిర్మిస్తాను' అన్నాడు. ఇవాన్ 'అలాగే కానియ్' అన్నాడు. 'నువ్వు కూడా మాతో నివశించు' అన్నాడు.

ఆ ఆసామి దేశములోనికి వెళ్ళి ఆ వెఱ్ఱివారందరిని పోగుచేసి 'మీరు చిన్నకొంపల్లో పందులవలె జీవిస్తున్నారు. మీకు బంగారు నాణాలు ఇస్తాను. ఇండ్లు కట్టండి' అన్నాడు. వారు ఇండ్లు కట్టేటప్పుడు విపరీతముగా బంగారు నాణాలు ఇచ్చాడు. వారి ఇండ్లు సగం పూర్తి అయిన తర్వాత అందరు పనిలోకి రావడం మానివేశారు. ఆ ఆసామి మరలా ప్రజలను పిలుస్తూ 'ఈసారి మరి ఎక్కువ నాణాలు ఇస్తాను, రండి' అన్నాడు. 'ఇంక మేము ఆ నాణాలు ఏమి చేసుకోవాలి? మాకు వాటిమీద ఇష్టంపోయింది. మా పిల్లలు ఇప్పుడు వాటితో ఆడుకోవడం లేదు' అన్నారు. ఆ ఆసామి బజారు వెళ్ళి బంగారు నాణాలతో ఏదయినా తినటానికి కొనబోతే ఆ వెఱ్ఱివాళ్ళంతా 'అవి మాకు వద్ద'న్నారు. అతను ఆకలికి అల్లాడిపోయాడు. అతను ఏ కష్టం చెయ్యడానికి ఇష్టపడడు. సాధారణ భోజనం అతనికి సహించదు. 'సరే! నీకు అన్నం పెడతాను, కాని యేసు నామంలో కొంచెం అన్నం పెట్టండి' అని అడగమంటే చాలా కోపపడి వెళ్ళిపోయాడు. 'యేసు' అనే పేరు వింటేనే వణికిపోతాడు. ప్రజలలో కొందరు ఇవాన్ దగ్గరకు వచ్చి ఆసామి సంగతి అంతా చెప్పారు. అప్పుడు ఇవాన్ 'అయితే అతనిని గొఱ్ఱెలు కాయటానికి వెళ్ళమనండి' అన్నాడు.

ఇష్టం లేకపోయినా ఆకలికి తట్టుకోలేక ఆసామి వేషంలో ఉన్న ఆ పెద్ద సాతాను గొఱ్ఱెలు కాయటానికి వెళ్ళి భోజనానికి ఇవాన్ ఇంటికి వెళ్ళాడు. ఇవాన్ చెల్లెలు భోజనం పనివారికి భోజనం వడ్డిస్తోంది. ఆసామి దగ్గరకు వచ్చి 'నీ చేతులు చూపించు' అని సైగచేసింది. ఆసామి చేతులు చూపాడు. 'నీ చేతులు తెల్లగా ఉన్నాయి. గోళ్ళు పెరిగాయి. నువ్వు ఏమి పనిచేసినట్లు గుర్తులు కనబడడం లేదు. అలా దూరంగా కూర్చో. పనిచేసి కష్టపడిన వారంతా తినిన తర్వాత మిగిలితే నీకు పెడతాను' అని సైగలతో చెప్పింది. 'లేకుంటే యేసు నామమున అడుగు' అన్నది. ఆసామికి పిచ్చి కోపం వచ్చింది. ఇవాన్ దగ్గరకు వెళ్ళాడు. 'నీ రాజ్యంలో చేతులతో కష్టపడిన వారికే అన్నం పెడతారు. ఇదేమి న్యాయం? చేతులతో కష్టపడి పనిచేసిన దానికంటే తలతో (మెదడుతో) పనిచేస్తేనే ఎక్కువకష్టాలు పడాల్సి వస్తుంది' అన్నాడు.

'అలాగా! అయితే తలతో పనిచెయ్యడం ఎలాగో నువ్వు ప్రజలకు నేర్పించు. ఈ ఊరిమధ్యలో ఎత్తైన స్తంభం ఉంది. మెట్లమీదుగా పైకి వెళ్ళి ప్రజలకు బోధించు' అన్నాడు. ఆసామి కష్టపడి పైకి వెళ్ళి తలతో (మెదడుతో) ఎలా పనిచెయ్యవచ్చునో చెప్పడం మొదలుపెట్టాడు. ప్రజలు విని, పనిపాట చేసుకోవడానికి పొలం వెళ్ళిపోయారు. ఆసామి మూడురోజులు వారికి ఉపన్యాసం ఇచ్చాడు. కాని ప్రజలు విని, వెళ్ళిపోయారు. ఆసామికి ఆకలివేసింది. తల తిరుగు తోంది, నీరసం వచ్చింది. ఊగి పడ్డాడు. తలకి దెబ్బ తగిలింది. ఇంకా అలానే ఊగుతూ... తలక్రిందులుగా ఊగుతున్నాడు.

ఇవాన్, అతని భార్య వచ్చారు. 'అయ్యో! తలతో పనిచేస్తే కూడా చేతులకు కాయలు కాచినట్లు తలకి దెబ్బలు తగులుతాయేమో అనుకొని 'ఆసామి క్రిందకు దిగిరా! తలతోనే అన్నం తిందువుగానీ' అని అరిచారు. ఆ పెద్ద సాతాను అలానే తలక్రిందులుగా నేలమీదపడింది. తలపడిన చోట నేలకి రంధ్రం ఏర్పడి లోపలికి వెళ్ళిపోయింది. అక్కడ రంధ్రము ఏర్పడడం చూచిన వెఱ్ఱివాడైన ఇవాన్ ఇది నాల్గవ సాతాను. అయితే చాలా పెద్ద సాతాను అనుకొన్నాడు.

ఇవాన్ ఇప్పటికీ జీవిస్తున్నాడు – వెఱ్ఱివాడు. ఆ ప్రజలు కూడా వెఱ్ఱివారే! సంతోషంగా ఉంటారు. చేతులతో కష్టపడతారు. ఎవరయినా వస్తే, ఆకలి అంటే అన్నము పెడతారు. ఇవాన్ తల్లిదండ్రులు, చెల్లెలు, భార్య, పెద్దన్న కుటుంబము, చిన్నన్న కుటుంబము అంతా ఒకచోటే సంతోషంగా జీవిస్తున్నారు.

**ఆ దేశంలో ఒకటే చట్టం. అదేమంటే – కాయలు కాచిన చేతులుగలవారికి భోజనం బల్లమీద పెడతారు. నున్నని మెత్తని చేతులు ఉన్నవారు మిగిలినది, అడుగు బొడుగు పెడతారు.**

✦ ✦ ✦

ఈకథ చాలా కుదించబడింది. కాని టాల్‌స్టాయ్ కథలు పుస్తకముగా తెలుగులో వెలువరించినప్పుడు పూర్తిగా ప్రచురిస్తాము.

సీరియల్

# వాక్యంలోని వనితలు

2

– శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలు

ఇక క్రొత్త నిబంధనలో మత్తయి సువార్త మొదటి అధ్యాయములో యేసుక్రీస్తు వంశావలి ఉంది. అక్కడ, "అబ్రాహాము ఇస్సాకును కనెను, ఇస్సాకు యాకోబును కనెను..." అంటూ వ్రాయడం జరిగింది. పురుషులే కన్నారా? దేవుడిచ్చిన శాపాన్ని భరిస్తూ వేదనతో కష్టపడి పిల్లలను కనిన భార్యల పేర్లు ప్రస్తావించలేదే!

అయినా ఆ వంశానుక్రమంలో ఐదుగురు స్త్రీల పేర్లు ఉండడం విచిత్రంగా కనబడుతుంది. వారు తామారు, రాహాబు, రూతు, బత్షెబ, మరియ. వీరి చరిత్రలు చూస్తే బొత్తిగా ఎన్నదగి నవి కావు. పైగా నీచమైనవి. అసలు స్త్రీలే తక్కువవారుగా ఎంచబడినపుడు ఈ నీచ ప్రవర్తన కలిగిన స్త్రీ వంశావలి లోనికి ఎలావచ్చారు? అదికూడా పరిశుద్ధుడైన రక్షకుని వంశావలి లోకి ఎలా వచ్చారు?

తామారు – భర్త చనిపోయిన తరువాత మామ ద్వారా బిడ్డలను కనిన స్త్రీ. ఆది:38

రాహాబు – ఒక వేశ్యాజీవితము జీవించిన స్త్రీ. యెహోషువ: 2

రూతు – విగ్రహారాధికులై శాపగ్రస్తుడైన మోయాబీయుల కుమార్తె. రూతు:10

బెత్షెబ – భర్త బ్రతికి ఉండగానే దావీదుతో గడిపిన స్త్రీ. 2సమూ:11

మరియ – అతి పవిత్రురాలే కాని పేదరాలు, లెక్కించదగిన స్త్రీ కాదు.

పవిత్రమైన స్త్రీకే విలువలేని పరిస్థితుల్లో సత్ప్రవర్తన కూడాలేని ఈ స్త్రీలకు పరిశుద్ధుడు, పవిత్రుడు, పాపుల రక్షకుడు ప్రభువైన యేసుక్రీస్తు వంశావలిలో ఎలాచోటు దొరికింది? అసలు వారి వంశంలో పరిశుద్ధుడైన ప్రభువు ఎలా జన్మించాడు?

విచిత్రంగానూ, వింతగానూ ఉండడం సహజమే! సర్వశక్తుడైన దేవుడు ఈ లోకానికి రక్షకునిగా రావాలంటే ఏ విధంగానైనా రావచ్చు. కాని ఒక స్త్రీని రక్షకుని రాకకొరకు ఉపయోగించుకోవడం ఆశ్చర్యంగా ఉంది. అదీ ఒక పేదరాలైన అనామిక. దేవుడు దయాదాక్షిణ్యములు గలవాడు, దీర్ఘ శాంతుడు, కృపాసమృద్ధి గలవాడు, దీనులను దరిద్రులను పైకి లేవనెత్తువాడు. విరిగి నలిగిన వారి ప్రాణమును ఉజ్జీవింపచేయ గలవాడు. వినయ మనస్సుగలవారి యొద్దను దీనమనస్సు గలవారి యొద్దను నివసించువాడు.

పాపులను రక్షించుటకే ఆయన ఈ లోకానికి వచ్చాడు. 1తిమోతి 1:15.

నశించిన దానిని వెదకి రక్షించుటకే ఆయన వచ్చాడు. లూకా 19:10

పాపులనే పిలువ వచ్చితివిగాని నీతిమంతులను పిలువరాలేదని ఆయనే చెప్పాడు. దీనులకు దరిద్రులకు దయాదాక్షిణ్యములు, కరుణా వాత్సల్యతలు చూపగలిగిన దేవుడు దీనస్థితిలోనున్న స్త్రీలను పాప పంకిలంలోకి జారిపడిన స్త్రీలను కనికరించాడు. లోక రక్షకునిగా ఉద్భవించడానికి ఒక స్త్రీని, దీనస్థితిలోనున్న ఒక పేదరాలిని సాధనంగా వాడుకొన్నాడు.

స్త్రీకి శాపం 'వేదనతో పిల్లలను కనడమే!' కాని దానిని గొప్పవరంగా మార్చాడు దేవుడు. అది ఒక ధన్యతగా స్త్రీకి అనుగ్రహించాడు. స్త్రీ తల్లికావడం ఒక గొప్ప ధన్యత! మరియ కనిన కుమారుడు లోకరక్షకుడు – ఎంతోమందిని ఆదరించి, ఆకలితీర్చి, ఆరోగ్యమిచ్చి, ఓదార్చి, ప్రాణంపోసి, కనికరించిన కరుణా వాత్సల్యతలు గలవాడు. దేవుడు స్త్రీలకు ఇచ్చిన శాపాన్ని వరంగా మార్చుకోవాలంటే స్త్రీ తన బిడ్డలను భయభక్తులతో పెంచడానికి శ్రద్ధ వహించడం ఎంతో ప్రాముఖ్యమైనది. ''నీవు లేచి రేయి మొదటిజామున మొఱ్ఱపెట్టుము. నీళ్ళు కుమ్మరించి నట్లు ప్రభువు సన్నిధిని నీ హృదయమును కుమ్మరించుము. నీ పసిపిల్లల ప్రాణము కొరకు నీ చేతులను ఆయన తట్టు ఎత్తుము" విలాప. 2:19

బిడ్డలను భయభక్తులలో పెంచగలిగినపుడు స్త్రీ శాపం వరంగా మారుతుంది. పిల్లలు దుర్మార్గులైతే అది తల్లికి శాపమే కదా! యేసుక్రీస్తు ప్రభువు ఈ లోకానికి రక్షకునిగా జన్మిస్తూనే ఆయన మొదటచేసిన గొప్పకార్యం స్త్రీ శాపాన్ని, వరంగా మార్చడమే! అధమస్థితిలో, ఎన్నికలేని స్థితిలో, విలువలేని స్థితిలో నున్న స్త్రీకి లోకరక్షకుని లోకానికందించ గలిగిన స్థానాన్ని అందించడమే! స్త్రీ యెడల దేవుడు చూపిన ప్రత్యేక కృప 'ఇంత' అని వర్ణించడం ఎవరికి సాధ్యం?

అందుకే ఎలీసబెతు వద్దకు వెళ్ళిన మరియ ఆత్మ సంపూర్ణురాలై పాడిన పాటలో "ఆయన తన దాసురాలి దీనస్థితిని కటాక్షించెను (లూకా 1:48)

సింహాసనముల నుండి బలవంతులను పడద్రోసి దీనులనెక్కించెను", అని పాడింది. (52వ)

ఆయన అంత కరుణా కటాక్షములు కలిగిన దేవుడు గనుకే వ్యభిచారమందు పట్టబడిన స్త్రీ, పాపాత్మురాలైన స్త్రీ, సమరయ స్త్రీ, మగ్ధలేనే మరియ లాంటి అధమస్థితిలోనున్న స్త్రీలు రక్షింపబడ్డారు.

ప్రపంచంలో స్త్రీ స్థానం ఏదైనా కావచ్చు. ఆమె అబల అయినా సమానహక్కులు లేకపోయినా, స్వాతంత్ర్యం లేక పోయినా పర్వాలేదు. ఎందుకంటే యేసుక్రీస్తు ప్రభువు దృష్టిలో మహోన్నత స్థానాన్ని పొందగలిగింది.

అందుకే ఆ కాలంలో స్త్రీలు యేసుప్రభువుకు ప్రత్యేక పరిచర్య చేసినట్టు చాల సందర్భాల్లో గమనించగలము.

ఆయన దేవుని రాజ్య సువార్తను తెలుపుచు, ప్రకటించుచు ప్రతి పట్టణములోను ప్రతి గ్రామములోను సంచారము చేయుచు రాజ్యసువార్తను ప్రకటించుచుండగా చాలామంది స్త్రీలు ఆయనతో కూడా ఉండి, తమకు కలిగిన ఆస్థితో కూడా ఆయనకు ఉపచారము చేసినట్టు వ్రాయబడి ఉంది. (లూకా 8:1-3)

యేసు బేతనియలో కుష్టరోగియైన సీమోను ఇంట ఉన్నపుడు ఒక స్త్రీ మిక్కిలి విలువగల అత్తరు బుడ్డి తీసుకుని ఆయన యొద్దకు వచ్చి దానిని ఆయన తలమీద పోసింది. ఇస్కరియోతు యూదా సణుగుకొనినపుడు "ఈమె జోలికి పోకుడి. ఈమె నా విషయమై ఒక మంచి కార్యము చేసెను" అని ప్రభువు చెప్పాడు. ప్రభువు మీద ఆమెకుండే ప్రత్యేక ఆరాధనా భావము ఆ మంచికార్యం చేయడానికి ఆమెను పురికొల్పింది.

యోహాను సువార్త 4వ అధ్యాయంలో తన పతనమైన జీవితాన్ని సవరించి, సరిచేసి, రక్షించిన ప్రభువుకొరకు తన దాహం మరచి, నీళ్ళకోసం తెచ్చిన కుండను కూడా విడిచిపెట్టి ఊరిలోనికి పరుగెత్తి అనేకులకు సువార్తనందించి అనేకులను ప్రభువుయొద్దకు నడిపించిన సమరయ స్త్రీ కృతజ్ఞత, ప్రభువు యెడల తనకున్న ఆరాధన గొప్పది.

యేసు బేతనియ గ్రామమునకు వచ్చినపుడెల్లా ఆతిధ్యమునందించి ఆయనను ఆరాధించిన మార్త, ప్రభువు పాదముల యొద్ద కూర్చుండి ఉత్తమమైన మార్గాన్ని యెంచు కొని ప్రభువు ప్రశంసలందుకొన్న మరియ (లూకా 10:38-42) మనమెరుగనివారు కారు.

యేసుప్రభువును సిలువకు అప్పగించినపుడు ఆయనను గూర్చి రొమ్ము కొట్టుకొనుచు దుఃఖించుచున్న చాలామంది స్త్రీలు ఆయనను వెంబడించినట్టు లూకా 23:27లో చూడవచ్చు. అప్పుడే ఆయన "యెరూషలేము కుమార్తెలారా! నా నిమిత్తము ఏడ్వకుడి, మీ నిమిత్తము మీ పిల్లల నిమిత్తము ఏడ్వుడి" అని చెప్పాడు. ఆ స్త్రీలు ఆయనను వెంబడించడమే కాదు, దూరము నుండి దుఃఖముతో ఆయనను చూస్తూనే ఉన్నారు. (మత్తయి 27:55). అంతే కాదు, ఆయనను ఏలాగు సమాధిచేసారో ఆయన దేహము ఏలాగువుంచబడెనో, ఎక్కడవుంచారో కూడా చూచిన తరువాతే వెళ్ళారు. (మార్కు 15:47, లూకా 23:56)

ఆదివారమున ఇంకా చీకటిగా ఉన్నపుడు స్త్రీలు తాము సిద్ధపరచిన సుగంధద్రవ్యములు తీసుకొని సమాధి యొద్దకు రావడం, ఆయన దేహము వారికి కనబడనందున వర్ణింపనలవి కాని వారి దుఃఖంచూస్తే వారి భక్తి, ఆరాధనభావం కనబడుతూ వుంది. మగ్ధలేనే మరియ అయితే సమాధి దగ్గరే దుఃఖపడుతూ కూర్చుండిపోయింది. యేసుప్రభువు కనబడగానే "రబ్బూనీ" అంటూ పిలిచిన పిలుపు ఆమె ఎంత ఆరాటంగా, ఆరాధనగా ఆయన పాదాల దగ్గర వాలిపోయిందో మనకు అర్థం అవుతుంది. "నేను ప్రభువును చూచితిని'' సంతోషంతో గొంతెత్తి పలికిన పలుకు భూదిగంతముల వరకు వ్యాపించి ఉండవచ్చునేమో!

మొదటిగ ప్రభువు పునరుత్థానుడై తిరిగిలేచిన 'సువార్త' చెప్పిన ఘనత స్త్రీకి దక్కడం ఎంత ధన్యకరం!

లోకానికి రక్షకునందించిందీ స్త్రీయే!

మొదటిగా సువార్తనందించిందీ స్త్రీయే!!

యేసుక్రీస్తు విలువలేని స్థితిలోనున్న స్త్రీకి మహోన్నత స్థితినందించి వారి ఆరాధనాభావాన్ని అందుకొన్నాడు.

లోకరక్షకునిగా స్త్రీ గర్భాన ఉదయించి వేదనతో పిల్లలను కందువు అనే శాపాన్ని వరంగా మార్చిన గొప్ప

**తరువాయిభాగం 21 వ పేజీలో**

# సువార్తలలోని యేసు కథ



సమాధిలోపల కొద్దిగా కదిలిక కనిపించింది. లోపల చీకటిగా ఉన్నది. నిలబడిన మనిషి కాళ్ళు, చేతులు ప్రేతవస్త్రములచే కట్టబడి ఉన్నాడు. ముఖమునకు రుమాలు కట్టబడి ఉన్నది. అందులోనుండి చూడగలుగుతున్నాడు. శరీరమంతా వస్త్రములతో కట్టబడినవాడై వాకిట నిలిచాడు. యేసుప్రభువు – ప్రక్కనున్న యోహాను, యాకోబును చూస్తూ 'మీరు అతని కట్లు విప్పి పోనియ్యుడి' అన్నాడు.

మార్త, మరియ వెంటనే యేసు పాదాలమీద పడ్డారు. సగం ఏడ్పు, సగం నవ్వుతో వారేమిచేస్తున్నారో, ఏమి మాట్లాడుతున్నారో ఎవరికి అర్థం కాలేదు. వెంటనే లేచి లాజరును గట్టిగా కౌగిలించుకొని ముద్దులవర్షం కురిపించారు. మరలా లాజరును యేసునొద్దకు తీసుకొని వచ్చారు. అందరు లేచి, యేసు దగ్గరగా వచ్చి, చెయ్యి పట్టుకొని గ్రామమువైపుగా నడవటం మొదలుపెట్టారు. నాలుగు ప్రక్కలనుండి జనం పరుగెడుతు వస్తున్నారు. లాజరు ఇంటికి వచ్చేటప్పటికి జనం మరీ ఎక్కువయ్యారు.

కొంచెంసేపటి క్రితం హృదయంలో నుండి వస్తున్న మూలుగుతో కన్నీరు కార్చిన యేసు కండ్లు మెరుస్తున్నాయి. మార్త, మరియలు ఆయన కంటికి చిన్నపిల్లలులాగ కనిపిస్తున్నారు.

ఆ పుట్టు గ్రుడ్డివానికి కన్నులు తెప్పించిన ఈయన లాజరు చావకుండా చేయలేడా అనిన జనం యేసును సామాన్య మానవునిగా చూడలేకపోయారు. పరిసయ్యులలో కొందరు యవ్వనస్తులు మాత్రం వారిలో వారు మాట్లాడు కొంటూ యెరూషలేమువైపు కదిలారు. మార్త, మరియలను ఓదార్చవచ్చిన యూదులు ఇంతకుముందు ఆయనను ఎరిగి ఉండినా ఇప్పుడు యేసు నిజంగా దేవునికుమారుడని హృదయములలో నమ్మారు. ఆయనను తాకినా చాలు అనుకొంటున్నారు. ఆయన వెంబడి నడుస్తున్నారు. యెరూష లేము వైపు కదలిన యవ్వనస్తులు – పరిసయ్యుల శిష్యులు. వారు గెత్సెమనే తోట ప్రక్కగా నడచి కెద్రోను వాగులో దిగి – గొఱ్ఱెలద్వారము గుండా పట్టణంలో ప్రవేశించి ప్రధాన యాజకుని ఇంటిలోనికి వెళ్ళారు.

వారు నడచి వస్తున్న వరవడి చూసి కయపగారు గబగబ వారి దగ్గరకు వచ్చాడు. ప్రశ్నార్థకముగా వారి వైపు చూస్తూ, కయపను చూడంగానే ఆ ముగ్గురు నమస్కారము చేసి, 'బేతనియలో నాలుగురోజులక్రితం చనిపోయిన లాజరు అంటే మార్త, మరియల సహోదరుని సమాధిదగ్గరకు యేసు వచ్చి లాజరును బ్రతికించాడు' అన్నారు. కయప వెంటనే ఒక బంట్రౌతుని పిలిచి "నువ్వు వెంటనే గుఱ్ఱంమీద 'అన్నా' గారిని ఇంకా నీకుదొరికిన మహాసభసభ్యులనందరిని అత్యవసర సమావేశమునకు హాజరుకమ్మని చెప్పు" అని ఆ యవ్వనస్తులకు ఆసనము చూపించి తను కూడా ఓ ఆసనము మీద కూర్చుని – "ఇప్పుడు చెప్పండి" అన్నాడు. అంతా వినిన తర్వాత లేచి నిలుచుని చేతులు రెండు వెనుకకు మడిచి అటూ ఇటూ తిరుగుతూ నడవటం మొదలుపెట్టాడు. మామూలుగా సన్‌హెద్రిన్ సభకు డెబ్బయి మంది సభ్యులుగా ఉంటారు. ప్రధానయాజకుడు ప్రధానిగా ఉంటాడు. ఒకరి తర్వాత ఒకరుగా వచ్చి వారివారి ఆసనములలో కూర్చుంటున్నారు.

అన్నా లేచి నిలుచుని "మనమేమి చేయు చున్నాము? ఈ మనుష్యుడు అనేక సూచకక్రియలు చేయుచున్నాడే! మనమాయనను ఈలాగు చూచుచు ఊరకుండినయెడల అందరు ఆయనయందు విశ్వాస ముంచెదరు. అప్పుడు రోమీయులు వచ్చి మన స్థలమును మన జనమును ఆక్రమించుకొందురు" అన్నాడు.

"అదెట్లా జరుగుతుంది?" అన్నారు మిఖాయేలు తన తెల్లని గడ్డాన్ని పైకిలేపుతూ.

"ఇంతకుముందు యూదా అనేవాడు వచ్చి – గొప్ప గొప్ప కార్యాలు చేస్తే అతనిని మెస్సయ్య అని జనం వెంబడిస్తే రోమీయులు నాటి యూదా ఏలికను తొలగించ లేదా?" అన్నారు అన్నా. ఇంతలో తలా ఒకమాట మాట్లాడటం ప్రారంభించారు. ఎవరు ఏమి మాట్లాడు తున్నారో అర్థం కావడం లేదు. ఈ సభకు అధ్యక్షుడు – ప్రధానయాజకుడైన కయప. కాని నిజానికి పెత్తనమంతా అతని మామ 'అన్నా'గారిది. పూర్వం 'అన్నా'గారే ప్రధాన

యాజకుడు. అయితే వెలారస్ గ్రేటస్ అనే రోమా పరిపాలకుడు అతనిని పదవిలో నుండి తొలగించాడు. అయినా 'అన్నా'గారు తన అల్లుని ఆ పదవిలో ఉంచి తను కథ నడిపిస్తున్నారు.

అన్నాగారు కయప వైపు చూశాడు. కయప లేచి నిలుచున్నాడు. సభ్యులు నిశ్శబ్దమైనారు. నిలువుటంగీ వేసు కొనిన కయప ఇప్పటికి పన్నెండు సంవత్సరాలుగా ప్రధాన యాజకునిగా ఎన్నో సమస్యలు పరిష్కరించాడు.

ఇప్పుడు సభికులందరిని చూస్తూ – మీకేమి తెలియదు. మన జనులందరు నశించ కుండునట్లు ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట మీకు ఉపయుక్తమని మీరు ఆలోచించుకొనరు అన్నాడు. ఇలా మాట్లాడుతున్న ప్పుడు అతని మొఖం మారిపోయింది. కండ్లు రంగు మారినవి. గొంతు కూడా మారి ఏదో ప్రవచిస్తున్నట్లుగా చెప్పాడు. సభికులందరు కయప మొఖం చూస్తూ తల లాడించారు. కొందరు ఇది యదార్ధము అన్నారు.

✦ ✦ ✦

ఇక్కడ మార్త ఇంటివద్ద జనం కోలాహలం సాయం కాలం ప్రొద్దుపోయిన దాక సాగింది. రాత్రి తొమ్మిది గంటలకు మార్త ఇంటివద్ద జనం కూర్చున్నారు. యేసు ప్రభువు దేవుని వాక్యం చెప్పి ముగించిన తర్వాత భోజనము అయిన తర్వాత పేతురును పిలిచాడు. ఉదయం బయలు దేరాలి అన్నాడు. పేతురు వెళ్ళి మిగిలిన శిష్యులకు చెప్పాడు. మరలా యోర్దాను నదీతీరము వెళ్దామా? అటు వెళ్తే మంచిది. యెరూషలేము పోకుంటే చాలు అన్నాడు తోమా. ఇక్కడ నుండి తొందరగా వెళ్తేనే మంచిది అన్నాడు పేతురు.

✦ ✦ ✦

ఉదయాన్నే లేచి ప్రయాణం ఉత్తరదిక్కుగా సాగింది. ఎఫ్రాయీము అనే గ్రామము వద్దకు వచ్చారు. ఆ ప్రక్కనే ఉన్న అరణ్యములో తన శిష్యులతో ధ్యానములోను, ప్రార్ధనలోను కాలము గడిపాడు యేసుప్రభువు. ఈసారి యెరూషలేముకు వెళ్తే తను శిలువ ఎక్కవలసింది. అదే తన తండ్రి చిత్తమయితే దానిని ఎదుర్కొనటానికి కావలసిన ఆత్మబలము ఆయన పొందుతున్నాడు.

లూకా సువార్త నాల్గవ అధ్యాయము పదమూడవ వచనములో అపవాది ప్రతి శోధనను ముగించి – అంటే అప్పటికి ముగించి కొంతకాలము ఆయనను విడిచి పోయెను. మానవునిగా ఆయనను ఎప్పుడూ శిలువ మరణము పొందకుండా చేయడానికి, లేక శిలువ మరణము ఆయనకు కలుగకుండా చేసి ఈ లోకమునకు ఆయన వచ్చిన పనిని దేవుని ప్రేరణచే ప్రవక్తలు ప్రవచించిన ప్రవచనాలను భంగం చెయ్యాలని ప్రయత్నిస్తూనే ఉన్నాడు.

యేసు తన శిష్యులతో ఎఫ్రాయీము ప్రాంతములో ఉన్న అరణ్యములో తన శిష్యులతో కూడ ఉన్నారు. ఇప్పుడు ఆయన వద్ద మూడుదారులు కనిపిస్తున్నవి. ఒకటి – సేవ మానివేసి నజరేతుకు వెళ్ళి తన కుటుంబముతో గడపడం, రెండు – పట్టణాలలో, గ్రామాలలో మాత్రం తిరుగుతూ దేవునిరాజ్యమును ప్రకటించడం, మూడవది – ప్రపంచము లో ఇంతకుముందు మానవునిగా ఎవరూ చెయ్యనిది లోకపాపమును మోసికొనుచూ శిలువలో బలి అయ్యే దేవుని గొఱ్ఱెపిల్లగా యెరూషలేము వైపు ప్రయాణం.

అదీకాక ఆయన సమయము ఇంకా రాలేదు. ఆయనకు తెలుసు – 1400 సంవత్సరాల క్రితం దేవునిచే ఏర్పరచబడిన పస్కాపండుగ మూడు దినములకు ముందుగా గొఱ్ఱెపిల్లను వాకిట్లో కట్టివెయ్యాలి. ఆ మూడు దినములు ఆ ఇంటివారు ఈ గొఱ్ఱెపిల్ల రక్తము మరణదూత నుండి తమ ప్రాణాలు కాపాడుతుందని. మానవులకు చివరి పస్కా పండుగ రాబోతున్నది. అప్పుడు మానవుల పాపభారమును మోసుకొంటూ ఆయన కల్వరికొండకి నడవాలి.

అప్పటికి సిలువ మరణం కొన్ని వేలమంది అనుభ వించారు. వారంతా తమ సొంత పాపములకై శిక్షగా సిలువ మరణము పొందారు. కాని ఇప్పుడు దైవమానవునిగా ఆదాము నుండి లోకాంతము వరకు మానవుల పాపమును ఆయన భరించాలి. ఇది అసలు సిలువ.

ఎఫ్రాయీము అరణ్య గ్రామములో శిష్యులతో ఉన్న యేసు తన శిష్యులకు తను పొందబోయే మరణమును గురించి చెబుతూనే ఉన్నాడు. ప్రార్ధనలో వారు కూడా ఈ శక్తిని పొందాలని ఆశించాడు.

ఆఖరి యెరూషలేము ప్రయాణం చుట్టు తిరిగి పెరియా మీదుగా ఎరికో మీదుగా నడువవలసి ఉంది.

**(సశేషం)**

# North East West South వార్తలు

## పాస్టర్‌పై దాడి

**జూలై 8, ఆంధ్రప్రదేశ్ :-** భువనగిరి మండలం, బొల్లెపల్లి గ్రామంలో జాని లాజరస్ (50) అనే పాస్టర్‌పై దాడి జరిగింది. వివరాలు పరిశీలిస్తే జూన్ 28వ తేదీన మల్లారెడ్డి అనే మతతీవ్రవాది – పాస్టర్ తనపై చేతబడులు చేస్తున్నాడని అసత్య ఆరోపణలు చేస్తూ పాస్టర్ ఇంటికి వచ్చి – నిమ్నకులస్థుల దేవుడిని ఇక్కడ ప్రకటిస్తూ కలుషితం చేస్తున్నావంటూ దాడిచేశారు. ఈ విషయమై పోలీసువారు ఇరువర్గాలను పిలిపించగా దాడిచేసిన వారు పాస్టర్ గారికి క్షమాపణలు చెప్పి ఇకమీదట ఆయన జోలికి వెళ్ళమని లిఖిత పూర్వక హామీ పత్రం అందజేశారు.

## నిజామాబాద్ జిల్లాలో పాస్టరుపై దాడి

నిజామాబాద్ జిల్లాలోని బోర్గోమ్ అనే గ్రామంలో పాస్టర్ జోసఫ్ మాండా(43) పై నరేంద్రగౌడ్ అనే వ్యక్తి దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ సంఘటన గత ఏప్రిల్ మూడవ తేది రాత్రి పదిగంటల ప్రాంతంలో జరిగింది. పాస్టరు కుమారుడు సన్ని వికలాంగుడు. అయినప్పటికీ అతడు – తండ్రిని కొడుతుంటే అడ్డువెళ్ళాడు. ఆ కుమారుని కూడా దుండగులు చితకబాదారు. కొడుకు సన్ని తీవ్రంగా గాయపడ్డాడు. ఆ తర్వాత మరోసారి నరేంద్రగౌడ్ పాస్టర్ భార్యను, కుమార్తెను దుర్భాషలాడి కొట్టినట్టు పేర్కొనబడింది. ఈ విషయం తెలియగానే పాస్టర్ జోసఫ్ యొక్క సహోదరుడు – పాస్టర్ ఆఖాన్ మక్కలూరులోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశారు.

## తమిళనాడులో పాస్టర్ పై దాడి

తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాలో ఉన్న ఒక గ్రామంలో ఆరెస్సెస్ గూండాలు ఒక చర్చీమీద దాడిచేసి తగులబెట్టారు. చర్చీతోపాటు, చర్చీలోని బైబిళ్ళన్నీ తగులబడిపోయాయి. పాస్టర్ ముత్తుస్వామి పదేళ్ళ క్రిందట చిన్న నందనం అనే గ్రామంలో చర్చి నిర్మించుకుని సేవచేస్తున్నాడు. 'గ్రేస్ గుడ్ న్యూస్ విజన్' అనే సంస్థనుకూడా ప్రారంభించాడు. ప్రభువుసేవ కార్యక్రమాలు చూచి ఓర్వలేని ఆరెస్సెస్ గూండాలు సుచేంద్రన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ పాస్టరు మతమార్పిడి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆ ఫిర్యాదులో ఆరోపించారు. గత మార్చి 24వ తేదీన పాస్టరును సుచేంద్రన్ పోలీసుస్టేషన్‌కు పిలిపించి, ఆరెస్సెస్ చేసిన ఫిర్యాదును చూపించి, చర్చిలో ఇకనుంచి ప్రార్ధనాది కార్యక్రమాలు చేపట్టబోనని, లిఖితపూర్వక హామీని తీసుకున్నారు. అయితే మార్చి 27వ తేదీన ఆరెస్సెస్ గూండాలు ఆయన చర్చి గేటును విరుగగొట్టి, ప్రహరీ గోడను కూడా కూల్చివేశారు. దీనిపై పాస్టరు ముత్తుస్వామి కన్యాకుమారి వెళ్ళి పోలీసు ఎస్.పి.కి ఫిర్యాదు చేశారు.

మరల ఏప్రిల్ 17వ తేదీ ఉదయం చర్చిలో ప్రార్ధన జరుగుతుండగా ఆరెస్సెస్ వారు ఆకస్మికంగా దాడిచేసి పాస్టరును, భక్తులను బెదిరించారు. ఆ పిమ్మట రాత్రి 8 గంటల సమయంలో వచ్చి చర్చిని పెట్రోలు పోసి తగులబెట్టారు. దీనిలో బైబిళ్ళన్నీ దగ్ధమైనాయి. ముత్తుస్వామి పోలీసులకు ఫిర్యాదుచేశారు. వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.